# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 319, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 31 - జనవరి - 2025


## పుంగనూరు ఓటర్ల లిస్టు కంటే...
## పెద్దిరెడ్డి పాపాల లిస్ట్ పెద్దది




- పెద్దిరెడ్డి పగలు పూజలు చేస్తూ రాత్రిళ్ల దోపిడీలు చేస్తుంటారన్న అనురాధ
- జగన్ కు తగ్గకుండా అవినీతి చేశారని విమర్శ
- పాడి రైతుల కష్టార్జితాన్ని దోచుకున్నారని మండిపాటు

# పార్టీ ముఖ్యులకు చంద్రబాబు పిలుపు
# - కీలక మార్పులు, రంగం సిద్ధం..!!

టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం
ఈ సారి ఆసక్తి కరంగా మారుతోంది
ప్రజాభిప్రాయం.. భవిష్యత్ కార్యాచరణ పైనా చంద్రబాబు కీలక నిర్ణయం
ప్రకటించే అవకాశం ఉంది
పార్టీ లో సంస్థాగత ఎన్నికలతో పాటుగా జాతీయ కమిటీలోనూ మార్పుల దిశగా కసరత్తు
మూడు సార్లు ఒకే పదవిలో కొనసాగుతున్న వారు తప్పుకుంటారని తేల్చి చెప్పారు
ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశం పైన చర్చించి.. విధానం ఖరారు
తెలంగాణ రాజకీయాల్లో టీడీపీ భవిష్యత్ పాత్ర పైన చర్చించి నిర్ణయం




సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలకు సిద్ధం అవుతున్నారు. టీడీపీలో ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందు కోసం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశానికి నిర్ణయించారు. కూటమిలో భాగస్వామి గా ఉంటూ అమలు చేయాల్సిన కార్యాచరణ పైన నిర్ణయించనున్నారు. అదే విధంగా పార్టీలో మిగతా..2లో

## 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం... అన్ని సేవలు వాట్సాప్ లోనే లభ్యం!




తొలి విడతలో 161 రకాల సేవలు లభ్యం
ప్రతి సమాచారం వాట్సాప్ లోనే లభ్యం
వాట్సాప్ ద్వారానే సర్టిఫికెట్లు పొందే అవకాశం

## విమానం, హెలికాప్టర్ ఢీ..
## నదిలో నుంచి 18 మృతదేహాల వెలికితీత




అమెరికాలో ఘోర ప్రమాదం
వైట్ హౌస్ కు దగ్గర్లో గాలిలో ఢీకొని నదిలో పడ్డ విమానం, హెలికాప్టర్
ప్రమాద సమయంలో విమానంలో సిబ్బంది సహా 64 మంది ప్రయాణికులు
ఆర్మీ హెలికాప్టర్ లో ముగ్గురు సైనికులు

## నేటి నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు.. ఢిల్లీలో కీలక భేటీ




రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం
నేడు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న రాష్ట్రపతి
ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్

## మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన..
## సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు




మహా కుంభమేళాలో బుధవారం తొక్కిసలాట ఘటన
ప్రాణాలు కోల్పోయిన 30 మంది భక్తులు
ఈ ఘటనపై యూపీ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ వ్యాజ్యం దాఖలు
పిటిషన్ వేసిన విశాల్ తివారీ అనే న్యాయవాది

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం ..
## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు




యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి నియామకంపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
పాలకమండలి నియామక ముసాయిదాలో మార్పులు ప్రతిపాదించిన సీఎం
ఆలయ సమీపంలో రాజకీయాలకు తావు లేకుండా చూడాలని ఆదేశాలు

# నీరు, విషం, మద్యం..
# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కీలక అంశాలు

## ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ

- మూడు ప్రధాన పార్టీలు చివరి రౌండ్ ప్రచారాన్ని అత్యంత కీలకంగా భావిస్తున్నాయి
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు
- మద్యం అంశం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్న మరో కీలక అంశం ఉచిత హామీలు




ఢిల్లీ : ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరింది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్‌ల అభ్యర్థులు, నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మిగతా..2లో

## ఊబకాయంపై యుద్ధం.. 'ఫిట్ ఇండియా' నినాదం..
# ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ : దేశంలో ఊబకాయంతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఉత్తరాఖండ్‌లో పర్యటించిన ఆయన.. దేశంలో ఊబకాయం సమస్య వేగంగా పెరుగు తోందని.. నమోదైన గణాంకాలే చెబుతున్నాయని చెప్పారు. ఫిట్‌నెస్‌పై ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఊబ కాయంతో మధుమేహం, గుండె జబ్బులు వంటి వ్యాధుల ప్రమాదం పొంచి ఉందన్నారు. 'ఫిట్ ఇండియా' ఉద్యమం ద్వారా దేశంలోని నేటి యువత ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన పెంపొందించుకుంటున్నారని.. మిగతా..2లో

## ఏపీలో మరో 20 వేల ఉద్యోగాలు
## -చంద్రబాబు కీలక నిర్ణయం..!





అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కీలకమైన హామీల్లో ఉద్యోగాల కల్పన కూడా ఒకటి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన కూటమి పార్టీలు.. ఇప్పుడు వాటిపై దృష్టిసారించాయి. ఇందులో భాగగా ఇవాళ జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో యువతకు 20 వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. చంద్రబాబు అధ్యక్షతన ఇవాళ మూడవ రాష్ట్ర పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది. ఇందులో 15 ప్రాజెక్టులకు సంబంధించి కీలక పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# మన సర్వేకు
# జాతీయ స్థాయిలో ప్రశంసలు

**" రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించింది"**

- రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర కుల గణనపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.
- సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ పూర్తయిందని, ముసాయిదా సిద్ధమైందని అధికారులు
- ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుంది
- దాదాపు 96 శాతానికి పైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు విజయవంతంగా సేకరించాయి
- ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేసిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024)కు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర కుల గణనపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో చేపట్టిన ఇంటింటి సర్వే మిగతా..2లో

## హైదరాబాద్‌ను పట్టించుకోని
## ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్




- హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం
- అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక

# విమానం, హెలికాప్టర్ ఢీ..
# నదిలో నుంచి 18 మృతదేహాల వెలికితీత

న్యూఢిల్లీ : అమెరికాలో విమానం, హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో నదిలో నుంచి 18 మృతదేహాలను వెలికి తీసినట్లు అధికారులు తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని వివరించారు. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బంది సహా 64 మంది, ఆర్మీ హెలికాప్టర్ లో ముగ్గురు సైనికులు ఉన్నారని చెప్పారు. వైట్ హౌస్ కు 5 కిలోమీటర్ల దూరంలో జరిగిన ఈ ఘోర ప్రమాదంపై ప్రెసిడెంట్ ట్రంప్ స్పందించారు. ప్రమాదంపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నానని, బాధితులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ముక్కలై నదిలో పడ్డ విమానం

వాషింగ్టన్ లోని ఎయిర్ పోర్టులో ల్యాండయ్యే క్రమంలో పీఎస్ఏ ఎయిర్ లైన్స్ కు చెందిన విమానం ఆర్మీకి చెందిన హెలికాప్టర్ ను ఢీ కొట్టింది. దీంతో గాల్లోనే రెండు ముక్కలైన విమానం పోటోమాక్ నదిలో పడిపోయింది. హెలికాప్టర్ కూడా నిట్టనిలువుగా నదిలో పడిందని అధికారులు తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఈ ఘోరం జరిగింది. ఆ సమయంలో నదిలో నీటి ఉష్ణోగ్రత -1 నుంచి -2 డిగ్రీలు ఉండొచ్చని అధికారులు చెప్పారు. నదిలో పడిపోయిన విమానంలోని ప్రయాణికులలో ఎవరైనా బతికి బట్టకట్టే అవకాశం తక్కువని అన్నారు. గాయాలకు తోడు గడ్డకట్టించే చలి కారణంగా వారి శరీర ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోయి అరగంటలోపే మృత్యువాత పడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

## నేటి నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు.. ఢిల్లీలో కీలక భేటీ

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ సమావేశాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ భేటీకి కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి జైరామ్ రమేశ్, గౌరవ్ గొగోయ్ హాజరయ్యారు. ఎన్డీయే, ఇండియా కూటమిలోని పార్టీల నుంచి పలువురు ఎంపీలు సమావేశంలో పాల్గొన్నారు. బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగడంపై వీరు చర్చిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ తొలి విడత సమావేశాలు రేపటి నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10వ తేదీ నుంచి ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నాయి. రేపు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెడతారు.

## మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన..
## సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు

న్యూఢిల్లీ : ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో బుధవారం తెల్లవారుజామున తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మౌని అమావాస్య సందర్భంగా కోట్లాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనపై యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేయడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధానపరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని అందులో కోరారు. కాగా, ఈ పిటిషన్ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై ఉత్తరప్రదేశ్ సర్కార్ స్టేటస్ రిపోర్ట్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. ఇక 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళాలో నిన్నటి వరకే 27 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించినట్లు యోగి సర్కార్ వెల్లడించింది. ఈ నెల 13న ప్రారంభమైన ఈ కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. సుమారు 40కోట్ల మంది వరకు భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం ..
## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట దేవస్థానం విషయంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలోనే ఈ దేవస్థానానికి పాలకమండలి ఏర్పాటునకు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు అధికారులను ఆయన ఆదేశించారు. పాలకమండలి ఏర్పాటునకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను ఆయన సూచించారు. బుధవారం తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి నియామకపు నిబంధనలపై సమీక్ష జరిపారు. తిరుమలలో మాదిరిగానే యాదగిరిగుట్ట ఆలయ సమీపంలో రాజకీయాలకు తావు లేకుండా చూడాలని, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయం తరపున చేపట్టాల్సిన అధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు, పాలకమండలి నియామకంపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనల విషయంలో సీఎం పలు మార్పులు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊబకాయంపై యుద్ధం.. 'ఫిట్ ఇండియా' నినాదం..
## ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

అది తనను ఎంతగానో సంతృప్తినిస్తోందని ప్రధానమంత్రి తెలిపారు. శారీరక శ్రమ, క్రమశిక్షణ, సమతుల్య జీవితం అనేవి మనిషి జీవితంలో ఎంత ముఖ్యమైనవో.. ఈ జాతీయ క్రీడలు మనకు నేర్పిస్తాయన్నారు. సరైన వ్యాయామం, పౌష్టికాహారంపై దేశ ప్రజలు కచ్చితంగా దృష్టిపెట్టాలి. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం కోసం కేటాయించాలి. అలాగే సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం కూడా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. అలాగే మనం తీసుకునే ఆహారంలో చెడు కొలెస్ట్రాల్, నూనె కంటెంట్ తక్కువ ఉండేలా చూసుకోవాలని ప్రధాని అన్నారు. ప్రతీ నెలా రెండు లీటర్ల వంట నూనెను వాడుతున్నట్లయితే.. అందులో 10 శాతం మేరకు తగ్గించండి.. తద్వారా ఊబకాయాన్ని నివారించే మార్గాన్ని మీరే కనుగొనవచ్చు. ఇలాంటి చిన్నా చితకా హోం రెమిడీస్ ద్వారా మీ శరీరంలో పెద్ద మార్పును తీసుకురావచ్చు. ఆరోగ్యకరమైన శరీరం మాత్రమే ఆరోగ్యకరమైన మనస్సును, ఆరోగ్యకరమైన దేశాన్ని సృష్టించగలదు. రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు, కార్యాలయాలు, రాజకీయ నాయకులు దీని గురించి అవగాహన కల్పించాలి. సరైన పోషకాహారం గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. మనమందరం కలిసికట్టుగా 'ఫిట్ ఇండియా'ని నిర్మిద్దామంటూ ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.

## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని
## ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

మొదటి పేజి తరువాయి



జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని, కోటి మంది నగర ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా? అని నిలదీశారు.గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు తమ కార్పొరేటర్ల గొంతును నొక్కుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోందన్నారు.హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్ట్ చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మన సర్వేకు
# జాతీయ స్థాయిలో ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని సీఎం రేవంత్ చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధి కారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ పూర్తయిందని, ముసాయిదా సిద్ధమైందని అధికారులు వివరించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సారథ్యంలో ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి ఫిబ్రవరి 2 వ తేదీలోగా నివేదిక అందజేయాలని ముఖ్య మంత్రి ఆదే శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కుల గణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాల ఒదరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. రాష్ట్రంలో గత ఏడాది నవంబర్ 6 వ తేదీన ఈ సర్వే ప్రారంభం కాగా, అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారం నాటికి సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం అధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమరేటర్లు, సూపర్?వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. " రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించగా, ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. దాదాపు 96 శాతానికి పైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు విజయవంతంగా సేకరించాయి. వీటికి సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి చేశాయి. కొన్ని చోట్ల కుటుంబాలు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు సమావేశంలో వివరించారు. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 4వ తేదీన సీఎం నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది.

# ఏపీలో మరో 20 వేల ఉద్యోగాలు
# -చంద్రబాబు కీలక నిర్ణయం..!

మొదటి పేజి తరువాయి



ఈ ప్రాజెక్టుల విలువ అక్షరాలా రూ.44,776 కోట్లు. ఈ మేర పెట్టుబడుల్ని ఆమోదిస్తూ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 20 వేల ఉద్యోగాలు కల్పన జరగబోతోంది. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైన ఇవాళ జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. అలాగే ఒప్పందాలపై ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని అధికారుల్ని సిఎం ఆదేశించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి సిఎం సూచించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తి కరంగా ఉందని అభిప్రాయ పడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని వారికి తెలిపారు.

## పుంగనూరు ఓటర్ల లిస్టు కంటే... పెద్దిరెడ్డి పాపాల లిస్ట్ పెద్దది

అమరావతి : మాజీ మంత్రి, వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములను ఆక్రమించుకున్నారనే ఆరోపణలతో ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ పెద్దిరెడ్డిపై విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి పగలు పూజలు చేస్తూ, రాత్రిళ్లు దోపిడీలు చేస్తుంటారని విమర్శించారు. జగన్ కు ఏమాత్రం తగ్గకుండా పెద్దిరెడ్డి అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేయాల్సిన పాపాలన్నీ చేశారని... ఇప్పుడు తనకేమీ తెలియదు అంటే సరిపోతుందా? అని ప్రశ్నించారు. శాండ్, ల్యాండ్, వైన్ మాఫియాతో వేల కోట్లు కొల్లగొట్టారని అనురాధ విమర్శించారు. శివశక్తి పేరుతో పాడి రైతుల కష్టార్జితాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. మదనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫైల్స్ తగలబడిన ఘటనలో తనకేమీ సంబంధం లేకపోతే... పెద్దిరెడ్డి ముందస్తు బెయిల్ ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు. పుంగనూరు ఓటర్ల లిస్ట్ కంటే... పెద్దిరెడ్డి చేసిన పాపాల లిస్ట్ పెద్దదని అన్నారు. 75 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా... ప్యాలెస్ కట్టుకుని, రోడ్డు వేసుకున్నారని అనురాధ విమర్శించారు. రేణిగుంట విమానాశ్రయం దగ్గర పెద్దిరెడ్డి భార్య పేరుతో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేసుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి తన అవినీతి సామ్రాజ్యాన్ని దేశవ్యాప్తం చేశారని అన్నారు.

## పార్టీ ముఖ్యులకు చంద్రబాబు పిలుపు
## - కీలక మార్పులు, రంగం సిద్ధం..!!

మొదటి పేజి తరువాయి

సంస్థాగత ఎన్నికల నిర్వహణ పైన నిర్ణయం తీసుకోనున్నారు. పార్టీ జాతీయ కమిటీలో మార్పులు పైన చర్చించనున్నారు. ఇదే సమయంలో పాలనా అంశాలు.. ప్రజాభిప్రాయం.. భవిష్యత్ కార్యాచరణ పైనా చంద్రబాబు కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

**పాలిట్ బ్యూరో భేటీ**

టీడీపీ పాలిట్ బ్యూరో సమావేశం ఈ సారి ఆసక్తి కరంగా మారుతోంది. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్న వేళ.. పార్టీ పరంగా మార్పులకు చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారు. పార్టీ లో సంస్థాగత ఎన్నికలతో పాటుగా జాతీయ కమిటీలోనూ మార్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. దీని పైన ఇప్పటికే లోకేష్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. మూడు సార్లు ఒకే పదవిలో కొనసాగుతున్న వారు తప్పుకుంటారని తేల్చి చెప్పారు. అందుతూ తనతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారని స్పష్టత ఇచ్చారు. పార్టీ ఇచ్చే బాధ్యతలను స్వీకరిస్తానని చెబుతూ.. పరోక్షం గా తన భవిష్యత్ పదవి గురించి చెప్పే ప్రయత్నం చేసారు.

**ఇలా ముందకెళ్దాం**

ఇప్పుడు పాలిట్ బ్యూరో సమావేశంలో ఏపీలో కూటమి భాగస్వామిగా ఉంటూ.. టీడీపీ భవిష్యత్ కోసం తీసుకోవాల్సిన అంశాల పైన చర్చ చేయనున్నారు. అదే విధంగా పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పించటం పైన నిర్ణయం చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశం పైన చర్చించి.. విధానం ఖరారు చేయనున్నారు. మిత్రపక్షాలతో సమన్వయం పైనా సీనియర్లకు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. సుదీర్ఘ కాలంగా పార్టీ పదవుల్లో ఉన్న ముఖ్య నేతలకు ఇక నుంచి ఇతర బాధ్యతలు కేటాయిస్తారని తెలుస్తోంది. అందులో భాగంగా పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయం కోసం వీరి సేవలను వినియోగించుకోనున్నట్లు సమాచారం.

**కీలక నిర్ణయాల దిశగా**

అదే విధంగా తెలంగాణలో బీజేపీ తో కలిసి పని చేసే అంశం పైన పార్టీ నేతల నుంచి చంద్రబాబు అభిప్రాయ సేకరణ చేయనున్నారు. తెలంగాణలోనూ కలిసి పని చేసే అంశం పైన తాజాగా అమిత్ షా అమరావతికి వచ్చిన సమయంలో ప్రస్తావనకు వచ్చింది. కాగా, తెలంగాణ రాజకీయాల్లో టీడీపీ భవిష్యత్ పాత్ర పైన చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక.. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో ప్రభుత్వం పైన ఉన్న అభిప్రాయం.. పార్టీ కేడర్ కు ప్రాధాన్యత వంటి అంశాల పైన ఈ భేటీలో నిర్ణయాలు తీసుకోనున్నారు. పార్టీలో మార్పులు - చేర్పుల గురించి చంద్రబాబు స్పష్టత ఇస్తారని చెబుతుండటంతో ఈ సమావేశం పైన ఆసక్తి కొనసాగుతోంది.

## ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్: మంత్రి నారా లోకేశ్



'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది. ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే 'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు.

ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్


యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా? అని పదేపదే నన్ను అడిగారు. గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సాప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సాప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయంలోనే అనుకున్నా. దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా? అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంఓయూ జరిగిన మూడు నెలల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలు చేస్తాం. ప్రపంచంలోనే వాట్సాప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు అని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. మన మిత్ర వాట్సాప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సాప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. మన మిత్ర ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సాప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.వాట్సాప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కే.దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నీరు, విషం, మద్యం.. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కీలక అంశాలు

మొదటి పేజి తరువాయి




పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా.. కొన్ని స్థానాల్లో స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు. ఓటర్ల మూడ్‌ను నిర్ణయించేది కావడంతో మూడు ప్రధాన పార్టీలు చివరి రౌండ్ ప్రచారాన్ని అత్యంత కీలకంగా భావిస్తున్నాయి.

ప్రచారంలో నీరు, విషం..

ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని యమునా నదిలో విషం కలుపుతున్నారని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం మొదలైంది. దీనిపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. హర్యానా ప్రజలు దేశభక్తులని, వారిపై ఇలాంటి ఆరోపణలు సరికాదని ప్రధాని అన్నారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా.. దీనిపై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నీరు, విషం అంశాలు కీలకంగా మారాయి.


ప్రచారంలో మద్యం అంశం

మద్యం అంశం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తొలిసారిగా ఆమ్ ఆద్మీ పార్టీని ఇరుకున పెట్టారు. పట్‌పర్‌గంజ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చౌదరి తరపున ప్రచారానికి వచ్చిన రాహుల్.. మద్యం కుంభకోణానికి మనీష్ సిసోడియా సూత్రధారి అంటూ ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్‌ను కార్నర్ చేసిన అర్వింద్ కేజ్రివాల్.. శీష్ మహల్‌లో నివసించే వారికి ప్రజల కష్టాలు కనిపించడం లేదన్నారు. ప్రధాని మోదీ, కేజ్రీవాల్ దొందూ దొందే అన్నారు. అద్దాల మేడల్లో ఉంటున్న వారు ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వుతున్నారంటూ ఆప్ కౌంటర్ ఇచ్చింది. శీష్ మహల్ ను ప్రధాని నరేంద్ర మోదీ కూడా టార్గెట్ చేశారు. మురికివాడలను ప్యాలెస్‌లుగా మారుస్తామంటూ అధికారంలోకి వచ్చిన వారు అద్దాల ప్యాలెస్‌లో నివసిస్తున్నారంటూ అర్వింద్ కేజ్రివాల్‌ను టార్గెట్ చేశారు.

ప్రచారంలో ఉచిత హామీలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్న మరో కీలక అంశం ఉచిత హామీలు. ఢిల్లీ ప్రజలకు 15 హామీలను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. ఆప్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఈ హామీల గురించి చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన బడా నాయకులు కూడా హామీలను ప్రస్తావిస్తూ ఓట్లు అడుగుతున్నారు.పట్పర్‌గంజ్ ర్యాలీలో ప్రధాని మోదీ కూడా హామీల గురించి ప్రస్తావించారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేరుస్తుందని ప్రధాని చెప్పారు. బీజేపీ హామీలను మోదీ హామీలుగా పరిగణించాలని..ప్రతి పని పూర్తి అవుతుందని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల చివరి రౌండ్‌లో కాంగ్రెస్ కూడా 5 హామీలతో ప్రచారం చేస్తోంది. రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2500 భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2015 నుంచి ఆప్ ఇక్కడ అధికారంలో కొనసాగుతోంది. మరోసారి అక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే కేజ్రీవాల్‌ను అక్కడ గద్దె దించి అధికార పీఠాన్ని సొంతం చేసుకోవాలని కమలనాథులు పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో మెరుగైన ఫలితాలతో పరువు నిలుపుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

## బి సి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ స్పీకర్,బి సి సంఘం జాతీయ అధ్యక్షులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్):హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ లో జరిగిన బి సి విద్యార్థి సమర శంఖారావం కార్యక్రమంలో బి సి సంఘం క్యాలెండర్ ని ఆవిష్కరించిన బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ శాసనసభ మాజీ స్పీకర్ మధుసూధనాచారి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి సి విద్యార్థి సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్, సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్, నియోజకవర్గ అధ్యక్షులు ఇందూరి సంజీవ్, సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం కేంద్ర కమిటి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్, గణేష్ చారి, మణి మంజరి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి సేవలు మరువలేనివి



(వరంగల్ జిల్లా బ్యూరో) (శుభోదయం న్యూస్) : పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసనే తన ఆయుధంగా మార్చుకొని తెల్లదొరలను భారతదేశ నుండి తరిమికొట్టిన మహోన్నతమైన వ్యక్తి మన మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. ఉప్పు సత్యాగ్రహంతో ప్రజలలో చైతన్య రగిలించి బ్రిటిష్ వారికి కంటిమీద కునుక్కు లేకుండా చేసిన మహాత్ముడు మనందరికీ ఆదర్శమన్నారు.మహాత్ముడి ఆశయ సాధనల కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అయినవోలు దేవస్థానం డైరెక్టర్లు దారం.పూర్ణచందర్, బందెల. వెంకన్న, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల. అనిల్, గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బోట్ల. వీరస్వామి, సీనియర్ నాయకులు పిన్నింటి. సునీల్ రావు, మార్కొండయ్య, సురేందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ రంగు. జనార్ధన్,జంగ. సాంబయ్య, పోకల శంకర్, బోట్ల.వెంకన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యలు లేవు విలేకరుల సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి...



సంగెం (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా. ధర్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు ఆత్మహత్యలు లేవు..కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సుమారు 420 మందికి పైగా రైతు ఆత్మహత్యలు జరిగాయి. రైతు ఆత్మహత్యలు జరగకూడదని,రైతులకు భరోసా కల్పించాలనే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.మండలంలోని పల్లారుగూడ గ్రామంలో అప్పుల భాదతో ఆత్మహత్య చేసుకున్న రైతు బానోతు తిరుపతి కుటుంబాన్ని నేడు కమిటీ సభ్యులు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించే కార్యక్రమం ఉండే..కానీ ఈ పర్యటన జరిగితే మండలంలో కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని బయపడి పొలిసు అధికారులపై ఒత్తిడి తెచ్చి పర్యటనకు ఎన్నికలకోడ్ అనే సాకుతో అనుమతి నిరాకరించారు.రైతులకు భరోసా కల్పించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని కుట్రలు చేసి రద్దు చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది దిక్కుమాలిన చర్య.మీరు ఎన్నికల్లో ప్రజలకు ఇస్తానన్న హామీలు ఎక్కడా అని అడిగితేనే కాంగ్రెస్ నాయకులు ఉలిక్కి పడుతున్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక,బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధరణచూసి కాంగ్రెస్ కు భయం పట్టుకుంది.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి.దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి కృషి చేసిన ఘనత కేసీఆర్ ది.రైతాంగానికి ఒక కొత్త ఒరవడి తెచ్చి రైతన్నలకు దన్నుగా నిలిచారు కేసీఆర్ . రైతుభీమా ,రైతుబంధు, పంటపెట్టుబడి, అందుబాటులో ఎరువులు,నకిలీ విత్తనాలను అరికట్టి,నాణ్యమైన 24 గంటల ఉచిత విధ్యుత్ ఇచ్చి,పండిన పంటలకు మద్దతు ధర కేటాయించి కొనుగోలుచేసిన ఘనత దేశంలోనే కేసీఆర్ ది ,బిఆర్ఎస్ ప్రభుత్వానిది.కేసీఆర్ లాంటి మహోన్నతమైన వ్యక్తిని నీ ఆనవాళ్లు లేకుండా చేస్తా అన్న రేవంత్ రెడ్డి ఆనవాళ్లే లేకుండా అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.రాష్ట్ర ప్రజలు అదే పనిలో ఉన్నారన్నారు.దేశానికె వెన్నుముక రైతులు.నేడు అదే రైతుల నడ్డి విరిచి మోసం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.నేడు జరగున్న మీటింగ్ ఆపొచ్చు..బిఆర్ఎస్ పార్టీ రైతులపక్షాన పోరాటం చేస్తూనే ఉంటది.మీ కుట్రలకు భయపడేవారు ఎవరులేరిక్కడ..ఇదే మీటింగ్ నిర్వహించేందుకు కోర్టును ఆశ్రయించి పరిమిషన్ తెచ్చి ఫిబ్రవరి ఒకటిన సమావేశం నిర్వహిస్తాం..రైతులకు భరోసా కల్పిస్తాం..నీ ప్రభుత్వానికి నీ అధికారులు,పోలీసులు సహకరిస్తారు కావొచ్చు..కానీ మాకు ప్రజల మద్దతుంది.ప్రజలంతా మావైపే ఉన్నారు అది గుర్తుంచుకోండి.ప్రజలు అంతా గమనిస్తున్నారు.మీరు ఇచ్చిన 420 దొంగ హామీలు.. చేస్తున్న మోసాలు.వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరుపాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి స్వర్ణ




సంగెం : (శుభోదయం న్యూస్) : సంగెం మండల కేంద్ర వాస్తవ్యులు కందగట్ల - నరహరి , తల్లి కందగట్ల లక్ష్మి మరణించగా విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ - వరదరాజేశ్వర్ రావుఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం. రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మునుకుంట్ల.మోహన్, మాజీ ఎంపిటిసి జగన్నాథ చారి, మాజీ సర్పంచ్ లు ఏనుబోతుల సదయ్య, పత్తిపాక రమేష్, రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల భూపాల్ రెడ్డి, పులి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డి పరామర్శ..



సంగెం మండల (శుభోదయం న్యూస్) : కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కందకట్ల నరహరి తల్లి లక్ష్మీ మృతిచెందగా ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఆయన వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



### కోడూరు. సదయ్యను పరామర్శించిన చల్ల. ధర్మారెడ్డి

సంగెం మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కోడూరు సదయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కోడూరు సదయ్య ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధర్మారెడ్డి వెంట బి ఆర్ ఎస్ మండల నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద...

(జిల్లా బ్యూరో ) (శుభోదయం న్యూస్) : :గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లుభూ సేకరణకై పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ, సంగెం మండలం చింతలపల్లి మండలాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్లు వెంకటస్వామి, రాజ్కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి కాలనీలోసీసీ కెమెరాలు



(శుభోదయం న్యూస్) : చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో దొంగతనాలు మరియు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న యని ఫణిగిరి కాలనీ వాసులు శివ ప్రకాష్ అన్న దృష్టికితీస్కొని వచ్చారువెంటనే సానుకులంగాస్పందించి 2 సీసీ కెమెరాలుఇప్పించారు.బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాష్ అన్నకు ఫణిగిరి కాలనీ వాసులు దామోదర్ రెడ్డి,సుధాకర్,వెంకటేష్,రవితేజ,ఆసిఫ్,మహేష్,కుల్దీప్,నరేష్,శ్రీను,ప్రభాకర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫాం ధరించాలి : చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం



/ శంకర్పల్లి : (శుభోదయం న్యూస్) : డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం శంకర్పల్లి మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు, క్లీనర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలను అతివేగంతో నడపకుండా రోడ్డుపై నిర్దేశించిన వేగంతో మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు అత్యవసరంగా ఉదయం పూట ప్రయాణం చేయాల్సి వస్తే మంచు పడుతున్నప్పుడు అతివేగంగా వెళ్లరాదు. వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై పార్కు చేయరాదు. ఒకవేళ మీ వాహనం బ్రేక్ డౌన్ అయినట్లయితే వెనుక వైపున రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్ ఉంచాలి. బండి లైట్లు సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా చూసుకోవాలి. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే మనము స్టాప్ అండ్ గో అనే పద్ధతిని పాటించాలి. తగ్గించి వాహనాలను నడపాలి. యూటర్న్ చేసేటప్పుడు అవతలి రోడ్డు మీద వస్తున్న వాహనాలను గమనించి ఎలాంటి వాహనాలు రానప్పుడు మాత్రమే యూటర్న్ చేయాలి. కార్యక్రమంలో కంపెనీ ఇన్చార్జి సంజీవ్, చందర్ నాయక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గా ఎ యోగేష్



./ శంకర్పల్లి (శుభోదయం న్యూస్) : : శంకర్పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గా ఎ యోగేష్ గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం యోగేష్ నార్సింగ్ మున్సిపల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తుండగా పదోన్నతి పై శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేసిన కమిషనర్ శ్రీనివాస్ జిహెచ్ఎంసి పరిధిలోకి బదిలీ అయ్యారు. నూతన కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతన కమిషనర్ కు మున్సిపల్ సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ 420 హామీలు 420 రోజులు పూర్తి మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి 420 రోజులు పూర్తయిన సందర్భంగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి



వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు రాజశేఖర్, హనుమంత్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వేణు, సంజీవరెడ్డి, మొగులయ్య, వెంకటేష్ గౌడ్, మంద భాస్కర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పి సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సదానంద రెడ్డి, గోపాల్ మురళి, మహేష్, సుధాకర్ రెడ్డి, భాస్కర్, ఎండి గౌస్, చంద్రారెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, సత్తయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధుడు ఆసరాగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డి





జిన్నారం (శుభోదయం న్యూస్) : అనారోగ్యంతో మంచానికి పరిమితం అయిన పి.రామకృష్ణ (75) అనే వ్యక్తి మరణించాడు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ వాసి అయిన రామకృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి బొల్లారం పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు తనవంతు సాయంగా ఆర్థిక సాయం అందించారు. ఆ దంపతుల్లో ఒకరు మృతి చెందడంతో ఆమె ఒంటరిగా మిగలడం తో ఆమె కు ఆనంద్ కృష్ణారెడ్డి మనోధైర్యాన్ని ఇస్తూ భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఒక కొడుకు స్థానం లో ఉండి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. కాగా గతంలో ఆ వృద్ధ దంపతుల్లో రామకృష్ణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి ఇప్పటికే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.

## ఎర్ర చెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక కృషి తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి



గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికి మరో ముందడుగు వేస్తూ.. ఎర్ర చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ చేసేందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని గుమ్మడిదల తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి అన్నారు. గత పాలకవర్గం సమయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ప్రపోజల్ పంపామని తెలిపారు. కాగా ఎన్. జీ. ఆర్.ఎస్ నిధుల ద్వారా హాస్టల్ రోడ్డు నుండి ఎర్ర చెరువు కట్ట వరకు కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు వేగవంతంగా సాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున స్థానిక నాయకుల తరపున ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తాలెల్మ లిఫ్ట్ ఇరిగేషన్ నుండి చెరువులకు నీరు విడుదల



టేక్మాల్ మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్) శ్రీ రేణుక ఎల్లమ్మ తాలెల్మ ఎత్తిపోతల పథకం ద్వారా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఆదేశాల మేరకు గురువారం నాడు కన్సన్ పల్లి , పెద్దాపురం, కుసంగి, గ్రామాల చెరువులకు నీటిని వదలడం జరిగింది. ఈ యసాంగి పంటకు నీటిని వదలడం చాలా సంతోషంగా ఉందని ఆయా గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమానికి జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, భీమ్ సింగ్, మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, లింగన్న, అశోక్ , పద్మనాభ రెడ్డి ,వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కే రాజు, శ్రీధర్ రెడ్డి ,మహిపాల్, మల్లప్ప , వైద్యనాథ్, నాగభూషణం, ప్రసాద్, ఆంజనేయులు, మరియు వివిధ గ్రామాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని చదవాలి : కలెక్టర్ రాహుల్ రాజ్



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి పాపన్నపేట (శుభోదయం న్యూస్) : ఉపాధ్యాయ,పట్టభద్రుల శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియమ నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు.గురువారం పాపన్నపేట తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో తో మాట్లాడారు.ఈఎన్నికల్లో విధుల నిర్వహణ,సంబంధిత పత్రాల తీరును తహశీల్దార్ సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.ఈనియామవళిని పాటించేలా పాలన యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలని ఎమ్మార్వో కు



సూచించారు.ఆనంతరం పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు.నీటి నల్లాలను,పాఠశాల లోని రెండు పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని,పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సహకారంతో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

## నాలో ప్రాణం ఉన్నంత పేద ప్రజల పక్షాన కొట్లాడుతూనే ఉంటా,

### - ములుగు మాజీ జడ్పీ ఛైర్పర్సన్ ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి





శుభోదయం న్యూస్)ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ..2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా ఈ రోజు మహాత్మ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు ఈ రోజు ములుగు జిల్లా కేంద్రం లోని గాంధీజీ గారి విగ్రహానికి ములుగు మాజీ జడ్పీ ఛైర్పర్సన్ ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి గారి ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మోసపూరిత కాంగ్రెస్ పాలనా పై విజ్ఞప్తి ఇవ్వడం జరిగింది.అనంతరం నాగజ్యోతి గారు మాట్లాడుతు వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయకపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు వైఫల్యాలను ఎండ కట్టాలి.మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు మోసపోయిన ప్రజల తరఫున మా బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణమాఫీ చేశారు. ములుగు లో మొత్తం అభివృద్ధి అనేది శూన్యం అయిపోయి మొత్తం అంధకారంతో నిండిపోయింది.జాతిపిత మహాత్మా గాంధీకి శిరస్సు వంచి వందనాలు, ఓ మహాత్మా ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించు,ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం దారి చూపించు, ఈ చేతకాన్ని కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి ప్రసాదించు. తక్షణమే ఇచ్చిన ఈ 420 హామీలను అమలు చేయకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ను గద్దె దించే వరకు కొట్లాడుతూనే ఉంటాం.నాలో చివరి శ్వాస వరకు పేదల పక్షాన వారికి న్యాయం జరిగే వరకు కొట్లాడుతూనే ఉంటా అని నాగజ్యోతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి,గారు పాలేపు శ్రీనివాస్ ఆకుతోట చంద్రమొగిలి ,దుర్గం రమణయ్య ,వేములపల్లి బిక్షపతి ,వేల్పూరి సత్యనారాయణ, పోరిక విజయ్ ,పోరిక పుమా నాయక్ ,గొర్రె సమ్మయ్య ,బైకాని సాగర్ కోకిల మహేష్, గరిక రఘు ఎండి యూనిస్ ,గంగ్రకోట సుధీర్, ఆదిరెడ్డి, గండి కుమార్. గడిగా రఘు రాందాస్, దుడబోయిన శ్రీనివాస్, మాదం సాగర్, పుర్రె స్వరూప, అనుముల సురేష్, రాణా ప్రతాప్ ఎండి కాసిం మేర్గు సంతోష్, నాగేష్ పాలకుర్తి రాజు, కవ్వంపల్లి బాబు నాగేష్ ,ఎండి నాజర్ కొమరం సిద్దు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు గోదావరిఖని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ కోలిపాక సుజాత. బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ మాట్లాడుతూ భారత దేశం స్వతంత్ర సంగ్రామంలో జాతిని జాగృతం చేస్తూ శాంతి యుత మార్గం లో ఉప్పు సత్యా గ్రహం క్విట్ ఇండియా విదేశీ వస్తూ బహిష్కరణ ఇలా అనేక పోరాటాలు శాంతి మార్గం లో దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చి నేడు జాతి పిత గా శాంతి దూత గా భారత దేశ ప్రజలచే కీర్తించ బడుతూ ప్రపంచ ప్రజలకు వారు చూపిన అహింస శాంతి మార్గం సత్య మార్గాలు ఆచరణీయం అనుసర నియం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ ముస్తఫా, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సూతారి లక్ష్మన్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మక రాజేష్, కల్యాణి సింహ చలం, దాసరి సాంబ మూర్తి, చుక్కల శ్రీనివాస్, మహ్మద్, గద్దం శేఖర్, బాబు మియా, గద్దం శ్రీనివాస్, అడేపు రవి, నజిముద్దిన్, గుండేటి శంకర్, మాలం మదు, దశరథం, దాసరి విజయ్, అల్లి శంకర్, కీర్తి నాగరాజు, పత్యం రాజు, లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.



మంగపేట మండలం (శుభోదయం న్యూస్) : లో అమరవీరుల స్తూపం స్థలం వద్ద గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేసిన మంగపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు 420 హామీలు - నేటికీ 420 రోజులు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది.డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు.

2021 లోనే మా ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క గారు పాల్గొన్నారు. కేసీఆర్ గారు మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు.గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు, పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు.మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగింది. కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చాము. 2.5 ఎకరాలు ఉన్న మాగాణి భూమిని 3.5 ఎకరాలకు పెంచాము. 5 ఎకరాలు ఉన్న చెలక భూమిని 7.5 ఎకరాలకు పెంచాము. మా ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము.రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదు. కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారు.. గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారు. అశోక్ నగర్ లో తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు.ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము.కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు, మోసపోయిన ప్రజల తరుపున మా పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశావు.మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ గారు 28,275 కోట్ల రుణమాఫీ చేసిండు.రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నావు.రైతు కూలీలకు 12 వేలు అన్నది భూటకం.అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు.రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత మా కెసిఆర్ ప్రభుత్వానిది. మీ అబద్దపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు.గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు.మా కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ... చేనేతలకు ఉపాధి కల్పించి వారికీ ఆర్థిక సహాయం అందించేవారు.ఇప్పుడు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు లేవు, చేనేతలకు ఉపాధి కూడా లేదుమీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో 30 మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు .గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకం. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక పార్టీ పై నిందలు వేస్తున్నారు.అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, %ఔాజూ% చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,%ఔాజూ% వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , జిల్లా నాయకులు తాటి కృష్ణ,%దీ=ఖ% జిల్లా అధ్యక్షులు కూర్బన్ ఆలీ, జిల్లా మహిళ నాయకురాలు కొమరం ధనలక్ష్మి,మహిళ మండల అధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి, మహిళలు, కాటూరి సుగుణ, అనురాధ,,%ఔాజూ% డైరెక్టర్లు, అచ్చ సత్యనారాయణ, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, సింగారిబోయిన నర్సయ్య ,పార్టీ నాయకులు గాదె శ్రీనివాస్ చారి, పబ్బోజు సత్యనారాయణ చారి,ఇదునూరి రవీందర్, చల్లగురుగుల తిరుపతి,మార్పుల వెంకట్ రెడ్డి, మాలికంఠ శంకర్, నిమ్మగడ్డ ప్రవీణ్, హుస్సేన్, ,అయూబ్,బుట్టో, అన్వర్,, పంజాల సత్యం,పంజాల సత్యనారాయణ, గుడిసేవ నాగేశ్వరావు,కర్రీ శ్రీను , బత్తుల వెంకన్న, కొంకతి బిక్షపతి, మాటూరి సోమయ్య, కుంజ వెంకటేశ్వర్లు, గంగుల శ్రీను ,గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ,చంద్రరావు,పండా శ్రీనివాస్, పుల్లారావు ,మునిగాల సాంబులు, పొదేం రాంబాబు, పగడాల వెంకట్ రెడ్డి ,యూత్ నాయకులు ముప్పారాపు సందీప్, సుంకోజు ప్రశాంత్ ,బొడ ప్రసాద్, లంజపల్లి సారయ్య ,ఆది, సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య,గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్,మునిగాల నరేష్, బియ్యని శ్రీను తదితరులు పులుగోన్నారు



## ఫిబ్రవరి 1న గోదారిఖని గాంధీనగర్ లోని నురాని అరబిక్ స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం

గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) పై విషయాన్ని పురస్కరించి తమరికి తెలియజేయునది ఏమనగా ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తేది: 01-02-2025 రోజున గోదావరిఖని గాంధీనగర్ లోని నురాని అరబిక్ స్కూల్లో ఉదయం 9గంటల నుంచిసాయంత్రం 4గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నాము.డాక్టర్ భవ్య గారు కంటి పరీక్షలు నిర్వహించనున్నారు.కులమతాలకు అతీతంగ ప్రజలందరూ ఈవిద్యశిబిరాన్నివినియోగించుకోవాలని కోరుతున్నాం ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ షేక్ హాజీ అలీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) : పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో తేదీ 30-01-2025 రోజున గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు 36వ డివిజన్ కార్పొరేటర్ బొంతల రాజేష్ చాలా రోజులు అనారోగ్యంతో కోలుకొని ఇంటికి వచ్చాడు.ఈరోజు





సాయంత్రం తన నివాసంలో పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

### రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్

### ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఎర్పాటు





రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి(శుభోదయం న్యూస్) ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి... ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో జరుపాలని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ గారు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి అధ్యక్షతన గురవారం సిరి ఫంక్షన్ హాల్లో ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా చందర్ గారు మాట్లాడుతూ... రామగుండంలో ఎన్టీపీసీ ఉత్పత్తి నుండి ఇప్పటికే వెలువడుతున్న కాలుష్యం తో ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఎన్టీపీసీ 2400 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి అయుతే సోలార్ ద్వారా నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సిలో బిఆర్ఎస్ పార్టీ నుండి కోరుకంటి చందర్ బిజేపి నుండి బల్మూరి అమరేందర్ రావు న్యూడెమాక్రసి ఈ.నరేష్ బిఎస్పి ఇరికిల్ల శంకరయ్య టి.డి.పి దామెదర్ రెడ్డి న్యూ ఇండియా పార్టి జె.వి.రాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జూపాక శ్రీనివాస్ తోకల రమేష్ పర్యావరణ పరిరక్షణ వేదిక ఉమ మహేశ్వర్ రావు, ఎన్సిపి మేకల శ్రీధర్ మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ నాయకులు నారాయణదాసు మారుతి బుర్ర శంకర్ గౌడ్ పాల్గొన్నారు

## కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేయాలి



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి(శుభోదయం న్యూస్) రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్(టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలోటి.యూ ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలోవినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలోకావాలని రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసెర్చ్ సెంటర్ ,మేడిపల్లి డంప్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం
శుక్రవారం -31-జనవరి-2025

# దేశానికి వెలుగులే కాదు స్థానికంగా కులవృత్తులకు ఉపాధి కల్పించాలి

**విద్య, వైద్య ఉద్యోగ అవకాశాలు స్థానికులకే కల్పించాలని బిఎస్ పి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు**




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో 50 ఏళ్ల కిందట బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మించారని ఇప్పటివరకు భూములు కోల్పోయిన అన్నదాతలను ఆదుకున్న పాపాన పోలేదని భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో ఎన్టిపిసి యాజమాన్యం ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్టిపిసి ఫేస్ 2 నిర్మాణానికి మంగళవారం పర్యావరణ కాలుష్య బోర్డ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి పోలీసు పహారా నిర్బంధంలో కొనసాగిందని ప్రజల అభిప్రాయాలు లేకుండా నిర్వహించే సభ.. ప్రజాభిప్రాయ సేకరణ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఏళ్ల కిందట నిర్మించిన పవర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి ఎంతవరకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు సమస్యల పరిష్కారం కాలేదని తిరిగి మళ్లీ ప్రాజెక్టు విస్తరణ పేరుతో ఈ ప్రాంతంలో పోలీసు పహారా మధ్య అధికారులు పాలకవర్గం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఒకపక్క ఈ ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. గాలి, నీరు, కాలుష్యం కోరల్లో విషపు వృక్షము కింద ప్రజలు తీవ్రభయాందోలనలతో బతుకీడుస్తున్నారు. యువత ఉద్యోగాలు లేక అల్లాడుతున్నారు కనీసం కాంట్రాక్టు ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. పర్యావరణవేత్తలు వైద్యులు ఈ ప్రాంతంలో ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా దేశానికి వెలుగులు నింపేందుకు ఈ ప్రాంత ప్రజలు విద్యుత్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్న వారి కనీస సౌకర్యాలు మౌలిక వసతులు కల్పనలో యాజమాన్యం పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు లేకుండా పోలీసులతో అభిప్రాయ సేకరణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వేలాది ఎకరాలు కోల్పోయి వ్యవసాయ ఆధారిత భూములు కోల్పోయి రైతులు ఇబ్బందులు, నీటి కాలువలు, చెరువులు కుంటలు, ఈత, తాటివనం విద్యుత్ ప్రాజెక్టుకు దగ్ధంవై చేపలు పట్టే మత్స కారులు, ముదిరాజుల జీవన విధానం, గౌడ్ అన్నలు రజకులు పూర్తిగా ఉపాధి లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కులవృత్తులను ఎన్టిపిసి యాజమాన్యం ప్రోత్సహించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రజలతో మమైకమై ప్రజాభిప్రాయం సేకరణ తిరిగి చేపట్టాలని అధికారులను కోరారు.

## కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 2 న కుంభం ట్రస్ట్ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,మండల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వలిగొండ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పూసుకురి లింగం కోరారు,ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా అంధత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుందని ఉచిత వైద్య శిబిరానికి వెళ్లేవారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు కంటి పరీక్షలు చేసి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని అన్నారు.

## ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతళ్లగూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో "ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. 58 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగింది. ఈ శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరియు వ్యాధి బారిన పడకుండా సకాలంలో టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యధికారి డా:రామ్మోహన్ రెడ్డి తెలిపారు, అదేవిధంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది.ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది.రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది, పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్, జే జీ వో ఉపేందర్ గోపాల మిత్రులు స్వామి, బిక్షం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 71వ జిల్లాస్థాయి సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపిక



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా 71 వ సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపిక యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ఆధ్వర్యంలో జరిగాయి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారుల వారి యొక్క నైపుణ్యతను వారి ఆటా క్రమశిక్షణ చూసి ఫిబ్రవరి నెలలో అదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మన జిల్లా క్రీడాకారులు ఎంపిక చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ గ్రామ మాజీ ఎంపిటిసి పల్సం సతీష్ మాజీ సర్పంచు గుండు శేఖర్ వార్డ్ మెంబర్,సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు నోముల నరేందర్ పెంటరెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు ఉడుత శంకరయ్య పల్సం మత్స్యగిరి గ్రామ ప్రజలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి -కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతాప రాములు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 2 న కుంభం ట్రస్ట్ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,మండల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతాప రాములుకోరారు, ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా అంధత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్నారు, ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తారని, ఉచిత వైద్య శిబిరానికి వెళ్లేవారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు కంటి పరీక్షలు చేసి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని, సూచనలు సలహాలు కూడా ఇస్తారని అన్నారు.

## ఉపముఖ్యమంత్రి ని కలిసిన మాద శంకర్ గౌడ్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాద శంకర్ గౌడ్ హైదరాబాదులోనీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఉపముఖ్యమంత్రి అభినందించారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి



మోత్కూర్ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని, ఈ అసమర్ధ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించి, జ్ఞానోదయం కలిగించాలని మోత్కూర్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను, నిరుద్యోగులను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను, కార్మికులను అన్ని రంగాల వారిని మోసం చేసిందని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. దశాబ్దాల పాటు దగా పడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్ల లో చిక్కుకుని విలవిలాడుతున్నరని అన్నారు. ఈ కాంగ్రెస్ సర్కారుకు 420 హామీలు అమలు చేసే బుద్ధినివ్వాలని మహాత్మా గాంధీ గారికి సవినయంగా ప్రదించమన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జంగా శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య,జిల్లా నాయకులు మరి అనిల్, బయ్యని పిచ్చయ్య, దబ్బటి శైలజ, దాసరి తిరుమలేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జిమల్లేష్, జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, మొరిగాల శ్రీను, మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, సింగిల్ విండో డైరెక్టర్ సామ పద్మా రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ మాదాను ఆంటోనీ, కోక బిక్షం,వార్డు అధ్యక్షులు చేతరాశి వెంకన్న, అన్నం దాసు విద్యాసాగర్, బోడ శ్రీను, కొమ్ము సైదులు,సూదగాని వెంకన్న, కనుక రాజు, తాటి లక్ష్మణ్, కొనటం మహేందర్ రెడ్డి, భాష బోయిన బిక్షం, సోషల్ మీడియా కన్వీనర్లు పొన్నెబోయిన మత్స్యగిరి, జిట్ట సాయికుమార్, యువజన ఉపాధ్యక్షులు కూరెళ్ళ ఇంద్రశే కర్, దండ్ల కళ్యాణ్, బందెల శ్రీను, బీఆర్ఎస్వీ అధ్యక్షులు జంగా శివ,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చుక్క అశోక్, ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్, దాసరి నరేష్,మైనార్టీ నాయకులు ఎండి జలాల్, ఎండి యూసుఫ్, నాయకులు దండ్ల కిష్టయ్య, అన్నదాసు మచ్చ గిరి, బుర్ర వెంకన్న, రుద్ర పెల్లి గణేష్, పంజాల మహేందర్, చేతరాశి నరేష్, కురుమిళ్ళ నరేష్, దాసరి ఎలేందర్, కన్నెబోయిన గిరి, కన్నెబోయిన పరమేష్, జిట్టాచింతయ్య, దాసరి రామకృష్ణ, చుక్క కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కారుపోతుల వెంకన్న తండ్రి మృతదేహానికి నివాళులర్పించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం




మోత్కూర్ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కారు పోతుల వెంకన్న, తండ్రి కారుపోతుల యాకయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గురువారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, కారు పోతుల యాకయ్య భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో వేసి, నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు, సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీర్, మెంట నగేష్ బాబురావు తదితరులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాగరిగారి ప్రీతం నివాళి



మోత్కూరు మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : దేశ స్వాతంత్ర్య పోరాటంలో అహింసా మార్గాన్ని అనుసరించి ప్రపంచానికి మార్గదర్శకుడైన మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాగరిగారి ప్రీతం గారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గాంధీజీ ఆశయాలను అనుసరించడం మన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. ఆయన చూపిన అహింసా మార్గం, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ సాధన మన అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను అమలు చేసి సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అండెం సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ విమల వెంకటేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రామచంద్ర గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీ ఎండి సమీరుద్దీన్, శ్రీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ, ప్రజాసేవకై అంకితభావంతో పనిచేయడం మనందరి బాధ్యత అని నేతలు అన్నారు.

## కోకా బిక్షం ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



మోత్కూరు మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : మోత్కూరు మున్సిపాలిటీ బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈ.సి.మెంబెర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోక బిక్షం చేసిన పలు సామజిక సేవలను గుర్తించి, హైదరాబాద్ కు చెందిన శివాని ఆర్ట్స్, వ్యాస కళాక్షేత్రం వారు మంగళవారం హైదరాబాద్ లో అవార్డు ను అందజేశారు. ఈ సందర్బంగా అవార్డు అందుకున్న కోక బిక్షంను బిఆర్ఎస్ శ్రేణులు శాలువాతో ఘన%శీ%గా సన్మానించి అభినందించారు . కార్యక్రమం లో మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ ,మాజి మార్కెట్ చైర్మన్లు చిప్పల పల్లి మహేందర్ ,యాకుబ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్ , జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, కూరెళ్ల పరమేష్, దాసరి తిరుమలేశ్, వార్డ్ అధ్యక్షులు విద్యాసాగర్, బోడ శ్రీను, పద్మా రెడ్డి , తాటి లక్ష్మణ్, చేతరాసి వెంకన్న , నాయకులు వీరస్వామి, మహేందర్, అశోక్, రమేష్ , చేతరాసి నరేష్ , మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లా కేంద్రంలో నీరా పరిశ్రమ ను ఏర్పాటు చేయాలి సమావేశంలో మాట్లాడుతున్న బాలగాని సత్యనారాయణ



మోత్కూరు మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కళ్ళు,నీరా పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. గురువారం తెలంగాణ గీతా పనివారల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశము మోత్కూరు కేఆర్ భవన్ లో చాపల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గీతవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న లక్షలాదిమంది గీత కార్మికులు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.కల్లు నీరా పరిశ్రమగా ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం అనేక సందర్భాలలో ప్రకటించారు కానీ, అమలుకు నోచుకోలేదన్నారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనంలో ఏర్పాటు చేసిన పరిశ్రమ అర్ధాంతరంగా ఆగిపోయినదని,అట్టి నీరా పరిశ్రమ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి, ఆ కేంద్రానికి మాజీ పార్లమెంటు సభ్యులు గీత పని వారల సంఘం జాతీయ అధ్యక్షులు స్వాతంత్ర సమరయోధులు బొమ్మగాని ధర్మభిక్షం గారి పేరు నామకరణ చేయాలని అన్నారు. గీత వృత్తిని ఆధునీకరణ చేయడానికి కార్పొరేషన్లకు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని, అదే తరహాలోనే ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించగా రాణి సొసైటీలకు 567 జీవో ప్రకారంగా 5 ఎకరాల భూమి కేటాయింపులు అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ డిమాండ్ చేస్తుందని అన్నారు. గీతా కార్మికులకు ఇచ్చే అటువంటి వృత్తి పెన్షన్ పెంచాలని, అట్లాగే ప్రమాదవశాత్తు గీత కార్మికులు మరణించినట్లయితే పెన్షన్ను తన భార్యకు వెంటనే మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గీతా పని వారిలను అందరినీ ఐక్యం చేసి, గ్రామాలలో మండలాలలో జిల్లా స్థాయిలో గీతా పనివారల సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు పబ్బు యాదయ్య మాట్లాడుతూ గత సమావేశం నుంచి నేటి వరకు నిర్వహించిన కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాల్సినటువంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలగాని సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు గాదగాని మాణిక్యం, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులిపలుపుల మల్లేశం, అనెపు వెంకట్, మోత్కూర్ మండల నాయకులు బత్తిని శ్రీను, ఎడ్ల నరేష్, కంచనపల్లి సొసైటీ అధ్యక్షులు పల్సంవెంకటయ్య, మోత్కూరు సొసైటీ అధ్యక్షులు బి సుసత్తయ్య, అంబాల మారయ్య, గడ్డం సోమన్న, పూజారి సైదులు, భయపల్లి మల్లేష్, పల్సం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్న స్కూల్ టీచర్ (అరుణ్ కుమార్) మరియు స్కూల్ హెచ్ఎం ను తక్షణమే సస్పెండ్ చేయాలి విద్యార్థిని తల్లిదండ్రులు డిమాండ్...



విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి శ్రీ వేణుగోపాల పురపాలక ఉన్నత పాఠశాల (గొల్లపల్లి)లో 7వ తరగతి చదువుతున్నటువంటి ఒలిపల్లి.మణికంఠ నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు అని తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థులు యూనిఫామ్ వేసుకొని రాకపోతే 50 రూపాయలు, బూట్లు కి 30 రూపాయలు, బెల్టు 20 రూపాయలు వసూలు చేస్తున్న టీచర్ అరుణ్ కుమార్, స్కూల్ హెచ్ఎం... ఓ గవర్నమెంట్ ఉద్యోగి ఇలా చేయడం అనేది సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు అని,ఒలిపల్లి.మణికంఠ తల్లిదండ్రులు తెలిపారు. అలాగే ఈరోజు యూనిఫామ్ వేసుకుని రాలేదని పరీక్ష కూడా రాయడం లేదని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న టీచర్ అరుణ్ కుమార్ హెచ్ఎం ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నారు... ఈ విషయంపై విజయనగరం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుంది. అని తెలిపారు...

## నూజివీడు మార్కెట్ యార్డు చైర్మన్ యువతకు కేటాయించాలి

**నియోజకవర్గ కార్యదర్శి కొండేటి ఉదయ్ (బాబి)కు యువతలో ఆదరణ ముసునూరు సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి కుమారుడు కావడం కొండేటి ఉదయ్ (బాబీ) కలిసి వచ్చే అంశం**



నూజివీడు ప్రతినిధి జనవరి 30 (శుభోదయం న్యూస్): నూజవీడు నియోజకవర్గంతెలుగుదేశం -బీజేపీ జనసేనకార్యకర్తల అభిప్రాయాలను పరిగణలో తీసుకొని నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్మన్ చదువుకున్న యువతకు ఇవ్వాలని నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం యువత కోరుకుంటుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు పలు సందర్భాల్లో యువతకు అధిక ప్రాధాన్య ఇస్తామని భవిష్యత్తు యువతదే అని తెలియజేశారు.నూజవీడు నియోజకవర్గం లో వున్నా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయ్యింది.ముసునూరు సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి కుమారుడు నూజివీడు నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి నాయకులు కొండేటి ఉదయ్ (బాబీ) కి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇవ్వవలసింది గా మన శాసన సభ్యుడు,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి శ్రీ కొలుసు పార్థసారథి గారిని మన కూటమి కార్యకర్తలు తరుపునకోరుచున్నారు.ముసునూరు గ్రామంలో వైసీపీ అరాచక పాలను నిరంతరం పోరాటాలు చేసి, సమస్యలు ను ఎదుర్కొని ముసునూరులో తెలుగుదేశం జెండాను ఎగరావేశారు. యువగళం పాదయాత్రలో ఐటిఏ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి పంచాయతీ పాలన లో ముఖాముఖి చర్చలో సమస్యలపై ముసునూరు సర్పంచ్ తో కొండేటి విజయలక్ష్మి చర్చించటం అప్పుడు వైసీపీ ప్రభుత్వంలో చర్చనీయంగా మారింది. మన 2024ఎన్నికల్లో మన కొలుసు పార్థసారథి గారిని నూజివీడు నియోజకవర్గం వచినప్పటినుండి ముసునూరు గ్రామం నుండి రమణక్కపేట గ్రామం వరకు అనేక గ్రామాలాల్లో సారధి గారి వెంట ఎలక్షన్ ప్రచారం చేసి మన మంత్రి గారి విజయం లో కీలక పాత్ర పోషించాడు కొండేటి బాబీ. భవిష్యత్తులో యువతను దృష్టిలో ఉంచుకొని మంత్రి గారు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇవ్వవలిసింది గా కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున కోరుకున్నట్లు తెలుస్తుంది.

## చిన్న పావని పంచాయతీలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ ను సందర్శించిన ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు:




లింగసముద్రం సురేష్ (శుభోదయం న్యూస్): చిన్న పావని పంచాయతీలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ను లింగసముద్రం మండల ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్నటువంటి చెట్లను మరియు పొదలను జెసిపి ద్వారా క్లియర్ చేయించి ఊర్లో ఉన్న వ్యర్ధాలను తీసుకుని వచ్చి అక్కడ వేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం సి ఓ రాజేష్ పంచాయతీ కార్యదర్శి రషీద్ భాష పాల్గొన్నారు.

## గాంధీజీ జీవితం భారతావనికి అపురూప చరిత్ర



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : స్వరాజ్య సాధనలో సత్యం, అహింస తన ఆయుధాలని చెప్పి బ్రిటిష్ పాలకుల చేతుల్లోంచి భారతమాతకు విముక్తి కలిగించిన మహోన్నతుడు గాంధీజీ జీవితం భారతావనికి అపురూప చరిత్ర అని పలువురు వక్తలు కొనియాడారు. దేశ జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం మండల మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకట సైదయ్య ఆధ్వర్యంలో స్థానిక రామాలయం సెంటర్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నతుడి గాంధేయ మార్గం మనకు స్ఫూర్తిదాయకమన్నారు. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమైందన్నారు. మాతృదేశ స్వాతంత్ర్యానికి గాంధీజీ చేసిన అహింసాయుత పోరాటం దేశ ప్రజలకే గాక ప్రపంచంలోని అన్ని దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. గాంధీజీ జీవితం, ఆదర్శాలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుండా రామ్మూర్తి, నాళం బాబు, చినబాబు, ఆకుల నరసింహారావు, కాంగ్రెస్ నేత కర్నాటి కోటయ్య, గుంటక కాశిరెడ్డి, ఏచూరి ముసలయ్య, గౌరు నాగేశ్వరరావు, అయోధ్య రాముడు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి రామకృష్ణ అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి పై న్యాయమూర్తి రామకృష్ణ అనుచిత వ్యాఖ్యలతో దూషించి అగౌరపరిచారని స్థానిక పోలీస్ స్టేషన్ లో టీడీపీ నేతలు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగార్జునకు ఫిర్యాదు చేసిన మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ అధ్యక్షుడు మామిడి రవి, పెద్ద సామియేల్ మాట్లాడుతూ మహిళను అసభ్య పదజాలంతో దూషించిన రామకృష్ణపై మహిళా రక్షణ, భద్రత చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరుతూ ఫిర్యాదు అందజేయగా , ఫిర్యాదును పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారన్నారు.

## పశు సంపద దేశ సౌభాగ్యానికి పట్టుగొమ్మ



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : దేశ సౌభాగ్యానికి పశు సంపద పట్టుగొమ్మ వంటిదని మాచర్ల, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సెయింట్ జోసెఫ్స్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పోటీలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యేలు ఆరుపళ్ళ జతల విభాగం పోటీలను గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఎడ్ల పోటీ నిర్వాహకులను అభినందిస్తూ పశు బల ప్రదర్శన పోటీలు రైతులకు ఎంతో ఉత్సాహం ఇస్తాయన్నారు. పశు సంపదను పరిరక్షించుకోవాలని వారు సూచిస్తూ రైతులకు ఆర్థిక ఆదాయాన్ని సమకూర్చే పశు సంరక్షణకై రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య శిబిరాలను, గోకులాలను నిర్వహిస్తోందన్నారు. పల్నాడు అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు

## జడ్పీ హైస్కూల్ పరిశుభ్రత కొరకు జేసీ అభిమానుల చేయూత



యాడికి జనవరి 30 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏపుగా పెరిగిన కంపచెట్లను, గడ్డి మొక్కలను టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి అభిమాని అయిన లియోక్లబ్ అధ్యక్షుడు, విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వం జేసీబీ ద్వారా సొంత ఖర్చుతో శుభ్రం చేయించడం జరిగింది. బుధవారం రోజున సోషల్ మీడియా లో ఈ కంప చెట్ల లో పాములు తిరుగుతున్నట్టు వీడియో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే. సామాజిక భాధ్యత తో తక్షణమే స్పందించిన విశ్వం ను హై స్కూల్ స్టాఫ్ , గ్రామస్థులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో యాడికి టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తిరుపురం నీలకంఠ ,గుండా నారాయణస్వామి, రామ చంద్ర , సుభాన్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట స్వామి, రవి,నాగరాజు, తిరు,శివ, కుమార్, చందు, ఫిరోజ్, నరేష్ స్కూల్ హెడ్ మాస్టర్ నాగన్న, ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు పాల్గొనడం జరిగింది..

# మహాత్మా గాంధీజి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన ఆర్యవైశ్య సంఘం



యాడికి జనవరి 30 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండలంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పండితుడు పూజారి దత్తు స్వామి మంత్రోచ్చారణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ అమరహే భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు.. భారతావనికి స్వాతంత్రం సాధించేందుకు పాటుపడిన వాళ్లలో ముఖ్యుడైన మహాత్మా గాంధీ గురించి కొనియాడడం జరిగింది. క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం ఉద్యమాలలో చురుకుగా పాల్గొని భారతావనికి బ్రిటిష్ వారి చెర నుంచి స్వాతంత్రం సాధించడం, శాంతియుత మార్గంలో గాంధీజీ చూపించిన పోరాట పటిమలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ ఆదిత్య పవన్, జీఎస్టీ రవి, శేఖర్, ప్రదీప్, విశ్వనాథ్ , సతీష్,రవ్వా రాము, లక్ష్మీ నారాయణ,ఎమ్మెస్,కేదార్, తదితర వాసవి కన్యకా పరమేశ్వరీ సంఘం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు...

## కొవ్వొత్తులతో గాంధీజీకి నివాళులర్పించిన పీపుల్స్ హ్యూమన్ రైట్స్ సభ్యులు



యాడికి జనవరి 30 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) పీపుల్ హ్యూమన్ రైట్స్ కమిటీ నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర అదేశాల మేరకు జిల్లా అద్యక్షుడు ఎ.విశ్వనాథ్, జిల్లా సెక్రెటరీ గుండా నారాయణ స్వామి అద్వర్యలో విద్యార్థులతో కలిసి పీపుల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు యాడికి మండల కేంద్రంలోని విజన్ హై స్కూల్ వద్ద నుండి కొవ్వొత్తులతో ర్యాలీగా ప్రధాన కూడలిలోని గాంధీ విగ్రహం వద్దకు వచ్చి గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన మహా నేతల్లో మహాత్మా గాంధీ అగ్రగణ్యులని,సత్యం అహింస మార్గాన్ని అనుసరించడం ద్వారా బ్రిటిష్ వారు భారతదేశం విడిచి వెళ్ళవలసి వచ్చిందన్నారు. భారతీయులు ఆయన్ను బాపూజీ అని, జాతిపిత అని పిలుస్తుంటారు. ఆయన అహింసా మార్గాన్ని అనుసరించి స్వేచ్ఛ కోసం పోరాడాడు బ్రిటీష్ దాస్య శృంఖలాల నుంచి విముక్తి కల్పించేందుకు భారతీయులకు కూడా మార్గనిర్దేశం చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ వింగ్ అద్యక్షుడు రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కుండా లక్ష్మి నారాయణ, పీపుల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు మురళీ, తిరుమలేశు,ఓబులేసు, ప్రసాద్ రెడ్డి,శేఖర్, శివప్రసాద్,చంద్రశేఖర్, దాసరి కృష్ణ, విజన్ హై స్కూల్ ఉపాధ్యాయులు అమర్ రాజశేఖర్ మరియు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారిగా చెన్నుపల్లి శ్రీనివాస్ చారి శుభాకాంక్షలు తెలిపిన సంఘ ఉపాధ్యక్షులు ముత్తలూరి మల్లికార్జున చారి



యర్రగొండ పాలెం నియోజకవర్గ ఇన్చార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘ కోశాధికారిగా ఎన్నికైన చెన్నుపల్లి శ్రీనివాసచారిని రాష్టస్ ఉపాధ్యక్షులు ముత్తులూరి మల్లికార్జున చారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాస్ చారి గత ఐదు సంవత్సరాలుగా వ బ్రాహ్మణ సంఘ అభివృద్ధికి అన్ని మండలాలలో సంఘ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘ అభివృద్ధి చెందుటకు చాలా కృషి చేశారు. రిజిస్ట్రేషన్ నెంబర్ 563/73, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చేవూరి రామస్వామి (హైకోర్టు అడ్వకేట్) ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాస్ చారిని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఎర్రగొండపాలెం విశ్వ బ్రాహ్మణ సంఘం తరుపున సంఘ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జమ్మోజు వెంకటేశ్వర చారి, బొద్దోజు బాలయోగి, రంగోజు మల్లికార్జున చారి, లింగాల సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జాతిపితకు ఘన నివాళి



యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన పుల్లలచెరువులో మహాత్మా గాంధీ కళా ప్రాంగణం వద్ద ఉన్న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పుల్లలచెరువు మండల ఆర్యవైశ్య అధ్యక్షులు గోపవరపు వెంకట గురునాదం మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం అయినది, పలువురు వక్తలు మహాత్మా గాంధీ చేసిన సేవలు గుర్తు చేశారు, కార్యక్రమంలో ఉప్పల హనుమంతరావు, ఆతుకూరి వెంకటేశ్వర్లు గజ్వేలి భాస్కరరావు, గోపవరపు చెన్నకేశవులు , గజవల్లి శ్రీనివాసరావు , గాజులపల్లి కృష్ణయ్య , గోపవరపు అని ల్, గోపవరపు కొండలు, చిల్లం చర్ల సుబ్బారావు, ఉప్పల కార్తీక్ , గోపవరపు మల్లికార్జున , కోపవరపు సుబ్బారావు , ,గ్రామ పెద్దలు కొర్లకుంట జానకి రఘు , ఆర్మీ బుజ్జి, అంగన్వాడి కార్యకర్తలు ,ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

## గార్లపేట జిల్లా ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): గార్లపేటలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోగుట్ల బిక్షాల్ రెడ్డి మహాత్మా గాంధీ, మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు. బిక్షాల్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి చేసిన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో విద్యార్థులందరూ దేశభక్తిని కలిగి ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీ గుండపునేని వెంకటేశ్వర్లు గారు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరామ్ మురళి, రమేష్, ఆదినారాయణ , అమరేశ్వరి మొదలగు వారు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి





దోర్నాల మండల రిపోర్టర్–ఆవులయ్య, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాలలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక నటరాజ్ కూడలిలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పెద్ద దోర్నాల శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవాసమితి అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, మొగిలి గుప్తా, గురుమూర్తి, మొగిలి కిషోర్, రమణారావు, బొగ్గరపు సుబ్బయ్య, చలువాది ఈశ్వరయ్య, తదితర సత్య సాయి బాబా సేవా సమితి బృందం పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించిన వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్ ): గురువారం జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కనిగిరి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈసందర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు మాట్లాడుతూ భారతదేశానికీ స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు..ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకోని దేశానికీ స్వాతంత్ర్యం సాధించటంలో కీలకపాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు.. అదేవిదంగా ఆయన ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దామన్నారు..గాంధీజీ గారు చూపినమార్గం నేటి యువతకు ఆదర్శనీయమని ఆయన బాటలో నడిచే విధంగా గ్రామ స్వరాజ్యాన్ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా నిరూపించారని గ్రామ పరిపాలన తీసుకొచ్చారని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపవరపు బోర్రా రెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి,స్టేట్ నాయకులు సాన రమణారెడ్డి,జిల్లా యూత్ నాయకులు ముల్లంగి రవీంద్రారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ విభాగం అధ్యక్షులు నాగమణి,పిసీపల్లి మండలం సేవాదళ్ అధ్యక్షులు మూలే రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి, అన్నపురెడ్డి తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను,ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి,రైతు సంఘం నాయకులు శ్యామల సాంబిరెడ్డి,కలికాయ నారాయణ,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,ఈర్ల శ్రీను, ఇండ్ల శ్రీకాంత్,సోషల్ మీడియా కో–కన్వీనర్ కంటూ కేశవ,మహిళా నాయకులు భారతి, షకీలా బేగం , సుస్మిత, నాగూరుభి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ. భూముల సర్వేలో అవకతవకలు



దోర్నాల మండల రిపోర్టర్–ఆవులయ్య, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా'పెద్ద దోర్నాల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఇప్పుడు జరుగుతున్నటువంటి భూముల రీ సర్వే లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ వారికి కనుసైగలలో రీ సర్వే జరుగుతున్నది కావున ఎటువంటి పార్టీలకు సంబంధం లేకుండా పార్టీల కు అతీతంగా రిసర్వేలు జరగవలసిందిగా కోరుచున్నాం ఉన్నది ఉన్నట్టు నిజాయితీ నిబద్ధతతో కూడినటువంటి రీ సర్వే జరగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు కావున రెవెన్యూ డిపార్ట్మెంట్ ఏ రాజకీయ నాయకులను ఈ సర్వేలో ఎంటర్ చేయకుండా సమగ్రంగా సర్వే చేయించి ఈ ఎర్రగొండపాలెం నియోజకవర్గ లోవైపాలెం. పుల్లలచెరువు. త్రిపురాంతకం. పెద్దరవీడు. పెద్ద దోర్నాలలో రాజకీయ నాయకులు వారికి అనుకూలమైనట్లు రెవిన్యూ డిపార్ట్మెంట్ ను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతూ మేము చెప్పిన వారికి మీరు పని చేయకపోతే ఇక్కడ నుంచి తప్పిస్తాం అని బెదిరిస్తున్నారు కావున ప్రభుత్వం కలెక్టర్ గారు రాజకీయ నాయకుల ప్రణయం లేకుండా తాసిల్దార్లకు సరైన అధికారాలిచ్చి.రైతులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు సిపిఎం పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది ఇట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం దోర్నాల మండల సిపిఎం పార్టీ దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి

## దోర్నాల డిగ్రీ కాలేజీలో ప్లానింగ్ డెవలప్మెంట్ కౌన్సిల్



దోర్నాల మండలం రిపోర్టర్-ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం, ఈరోజు అనగా 30- 01- 2025 తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోర్నాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సావిత్రి గారి అధ్యక్షతన కాలేజీ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ సి పి డి సి మీటింగ్ జరిగింది ఆ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు చేశారు 1. కాలేజీకి సొంత స్థల సేకరణ2 ప్రస్తుతం జూనియర్ కాలేజీ బిల్డింగ్ లో




తాత్కాలిక వసతుల కల్పన 3. దాతల సహాయముతో కాలేజీకి ఫర్నిచర్ కంప్యూటర్లు మొదలగు వస్తువుల సేకరణ 4. కాలేజీ అభివృద్ధికి అవిరాల కృషి చేయడం ఈ సమావేశంలో సిపిడిసి సెక్రటరీ శ్రీ ఎస్ కె మహబూబ్ సాహెబ్ శ్రీ వై దాసయ్య గారు శ్రీ ఈ దేవయ్య గారు శ్రీ కె.వి సుబ్బారెడ్డి గారు శ్రీ డి వెంకటేశ్వర రెడ్డి గారు సి డి ఈ పి ఆర్ పంచాయతీరాజ్ మరియు అడ్వకేట్ శ్రీ వి కాశయ్య గారు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

## గత 3 సంవత్సరాల నుండి వ్యాయామ గురువు లేని ప్రభుత్వ జూనియర్ కాలేజీ అంటూ ఉంటే అది టంగుటూరా?!

టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- గత 3 మూడు సంవత్సరాల నుండి స్థానిక శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ జూనియర్ కళాశాల నందునందు వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడం శోచనీయమని పలువురు భావిస్తున్నారు. ఈ క్రమంలో విద్యతో పాటు విద్యార్థులకు శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే క్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతైనా ఉందనేది నిజం. కానీ వాటన్నిటికీ తిలోధకాలిచ్చి వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం లేకుండా విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెట్టటం ఎంతవరకు సబబు అనేది విశ్లేషకుల భావనగా ఉంది. ఏది ఏమైనాప్పటికీ గత ప్రభుత్వ మీనమేషాలు ఎలా ఉన్నా..ప్రస్తుత కూటమి ప్రభుత్వం యొక్క వైఖరి ఏ విధంగా ఉందనేది ప్రశ్నార్ధంగా మారిందనేది విశ్లేషకుల భావనగా ఉంది. కనుక సత్వరమే సంబంధిత అధికారుల చొరవతో వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని విశ్లేషకులు భావిస్తున్నారు.



## జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ను సంప్రదించిన-జనసేన రాంబాబు

టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- రవి ప్రియ గ్రూప్ అధినేత జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ను ఆ పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు గురువారం మర్యాదపూర్వకంగా సంప్రదించడం జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ టంగుటూరు మండలంలోని జనసేన నాయకుల కార్యకర్తల పరిస్థితులు గురించి రవి శంకర్ కి విన్నవించినట్లు ఆయన పేర్కొనడం జరిగింది.

## కావూరి దయానందం వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం




కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్ ): కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో కావూరి దయానందం వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో దయానందం సతీమణి షకీలా ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలకు అన్నదానాన్ని అందించారు ఈ సందర్భంగా స్నేహా హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు మాట్లాడుతూ దయానందం(ఏపీఎం %ణ=ణూ%) హనుమంతుని పాడు లో తను సేవలను అందిస్తూ అకాల మరణం పొందినందుకు చింతిస్తున్నామని, వారి యొక్క సేవలను కొనియాడారు.ఆయన వర్ధంతి సందర్భంగా వారి సతీమణి పేదలకు భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు ఇలానే ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలోని శుభకార్యాల సమయంలో పేదలను గుర్తించుకొని వారికి సేవ చేసే సంకల్పాన్ని అలవర్చుకోవాలన్నారు ప్రార్థించే పెదవుల



కన్నా సాయం చేసే చేతుల కోసం ఎంతోమంది ఆశగా ఎదురు చూస్తుంటారని అలాంటి వారి కోసం సహాయం చేసేందుకు ప్రతి ముందుకు రావాలని, అన్నారు.ఈ కార్యక్రమంలో దయా నందం కుటుంబ సభ్యులు, వారి సతీమణి షకీలా, కనిగిరి డిపో అసిస్టెంట్ మేనేజంసిజెఎస్ రాణి, స్నేహ హస్తం సభ్యులు వెంకటేశ్వర్లు, బేబీ రాజ్, నారాయణ, భాస్కర్ కాసిం, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హృదయ పూర్వక శుభాకాంక్షలు



(శుభోదయం న్యూస్ ):నిరంతరం పార్టీ కోసం కష్టపడే తత్వం,నమ్మిన సిద్ధాంతం కోసం ఎదురోడ్డి పోరాడే నైజం, మా అన్న కాశీనీడి.బాజీ గంగాధర్ రావు కి గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి గా నియమితులైన సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు. మీ.. సురేంద్ర తిరుమలశెట్టి

## చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేయి గొంతులు సభను జయప్రదం చేయాలి.



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్ ): హైదరాబాదులో ఫిబ్రవరి 7 తేదీన జరిగే లక్ష డప్పులు వేయ్యి గొంతులు సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి రావినూతల కోటయ్యమాదిగ జయప్రదం చేయాలని శ్రీ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం ఎర్రఓబనిపల్లె, ఎడవల్లి,సూరాపారెడ్డి కాలనీ,పాతూరు దేవాంగనగర్లలోవెయ్యి డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనం టూ రావినూతల కోటయ్యమాదిగ, కనిగిరి మండల అధ్యక్షులు మాసిపోగుబాబు మాదిగ, యక్షంపాడు మండల అధ్యక్షుడు రామయ్య మాదిగ కనిగిరి ప్రధాన కార్యదర్శి తిరుపాల్ మాదిగ కనిగిరి ఎమ్మెస్పీ నాయకులు జీవయ మాదిగ ఎన్ఎస్పి కోళ్ల విలియం మాదిగ బలసా నీ రోజేష్ మాదిగవాగేపురం పర్సనందం మాదిగ పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంత వరకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోనే కొనసాగుతా : ఆదిమూలపు సురేష్



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సింగరాయకొండ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, గత రెండు రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న తప్పుడు సమాచారం పై స్పష్టతనిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కథనాలు సృష్టించడం తగదని విమర్శించారు. ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేయడం అనాగరిక రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.అలాగే, వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంపై



తనకు అపారమైన నమ్మకం ఉందని, ఎలాంటి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. తన ఊపిరి ఉన్నంత వరకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోనే కొనసాగుతాననీ తప్పుడు ప్రచారాన్ని నమ్మకండనీ స్పష్టం చేశారు. మీడియా వర్గాలను నిజాలను మాత్రమే ప్రసారం చేయాలని, ప్రజలను దారితప్పించే వార్తలను ప్రచురించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## కంటైనర్ లో తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న బాధితులు కె బిటగుంట సమీపం కంటైనర్ తో పాటు మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీస్ లు. సాంకేతిక పరిజ్ఞానం తో కార్ల అక్కమ రవాణా గుట్టు రట్టు. సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిన సిఐ హాజరత్యయ్య.




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-నేరం చేసేవాడు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఎక్కడో ఒక చోట చిక్కిపోతాడు అన్న సామెతను నిజం చేస్తూ జులాయి సినమా తరహాలో కంటైనర్ లో కార్లు తరలిస్తున్న ముఠా గుట్టును హైవే మొబైల్ పోలీస్ సహకారం తో యజమాని స్నేహితులు పోలీస్ లకు అప్పగించారు. ఇంత కాలం 16 వ నంబర్ జాతీయ రహదారిని అడ్డాగా చేసుకుని రేషన్ బియ్యం, గంజాయి దొంగతనాలు, వాహనాల అపహరణ హత్యలకు పాల్పడే ముఠాలు,చోరీ ముఠాలకు భిన్నంగా కంటైనర్ తో అపహరించిన కార్లు రవాణా చేసే ముఠా భయాందోళన కలిగిస్తుంది. హైదారాబాద్ గీతం హుండాయ్ షోరూం లో జూమ్ యాప్ ద్వారా రెండు రోజుల క్రితం కారు బుక్ చేసుకున్నామని రెండు రోజులుగా సమాచారం లేక పోవడం తో కారు గురించి విచారించి ఆందోళనకు




గురయ్యానని కారు యజమాని స్నేహితుడు సుమంత్ వెల్లడిస్తున్నారు. వాస్తవాలు ఎలావున్నా కంటైనర్ ద్వారా కార్లు అపహరణ సంఘటన సింగరాయకొండ లో చర్చ నియాంశం అయింది. రెండు రోజుల క్రితం కొనుగోలు చేసిన కారు అదృశ్యం కావడం తో ఆందోళన చెంది కారుకి ఉన్న జి పి ఎస్ సాంకేతిక పరిజ్ఞానం తో హైదారాబాద్ నుండి చెన్నై కి బయలు దేరారు. దానిలో భాగంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధి లోని జరుగుమల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో 16 వ నంబర్ జాతీయ రహదారి పై కలికవాయ బిట్రగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద హై వే పోలీస్ సహాయం తో కారు అపహరణకు గురైన కారు అక్రమంగా తరలిస్తున్న కంటైనర్ ని పట్టుకుని పోలీస్ లకు అప్పగించారు. జులాయి సినిమాలో కంటైనర్ ద్వారా నగదు తరలిస్తూ పట్టుబడిన విధంగా కొత్త తరహాలో కార్లు అపహరించి కంటైనర్ ద్వారా తరలిస్తున్న ముఠా గుట్టు రట్టయింది. కంటైనర్ ద్వారా అపహరించిన కార్లు సమాచారం అందుకున్న సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యం లో జరుగుమల్లి ఎస్సై సిబ్బంది రంగం లో దిగి అక్రమంగా రవాణా అవుతున్న మూడు కార్లను సింగరాయకొండ సిఐ కార్యాలయానికి తరలించారు. సంఘటన స్థలం లో కంటైనర్ ని పోలీస్ లు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహణ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):- సింగరాయకొండలోని స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ లలితా మేడం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, భారతదేశానికి శాంతియుత మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. అహింస, సత్యాగ్రహం అనే రెండు మహా ఆయుధాల ద్వారానే బ్రిటిష్ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయగలిగారని ఆమె వివరించారు. దాదాపు 200 సంవత్సరాల పాటు పరిపాలించిన బ్రిటిష్ అధికారులను స్వదేశానికి పంపించి, భారత ప్రజలు స్వేచ్ఛాయుత జీవితం గడిపేలా చేసిన గొప్ప ధైర్యశాలి గాంధీ%అ%అని ప్రశంసించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గాంధీ జీవిత ఘట్టాలను, స్వాతంత్రోద్యమ సంఘటనలను వేషధారణలతో ప్రదర్శించారు. అనంతరం వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా గాంధీజీ పోరాట స్ఫూర్తిని పాటల ద్వారా వివరిస్తూ గాంధీ సిద్ధాంతాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీ సేవలను స్మరించుకున్నారు.

## 8 మంది బందీలను విడుదల చేయనున్న హమాస్..



గాజా స్ట్రిప్ : హమాస్ గురువారం మరో ముగ్గురు ఇజ్రాయిల్ బందీలను, ఐదుగురు థాయ్ బందీలను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో గాజా స్ట్రిప్‌లో కాల్పుల విరమణ ప్రారంభమైన తర్వాత హమాస్ మూడవ విడత బందీలను విడుదల చేస్తోంది. ఉత్తర గాజాలోని జబాలియా పట్టణ శరణార్థుల శిబిరంలో నిర్వహిస్తున్న ఓ కార్యక్రమంలో హమాస్ మహిళా ఇజ్రాయిలీ సైనికురాలు అగామ్ బెర్గర్ (20)ని రెడ్‌క్రాస్‌కి అప్పగించింది. బెర్గర్‌ను అప్పగించినట్లు ఇజ్రాయిల్ ధృవీకరించింది. 2023, అక్టోబర్ 7న హమాస్ బందీలుగా పట్టుకున్న 100 మందిలో బెర్గర్ సహా ఐదుగురు సైనికులు ఉన్నారు. మిగిలిన నలుగురు సైనికులను శనివారం (జనవరి 25)న విడుదల చేశారు. బెర్గర్‌తో పాటు మరో ఇద్దరు ఇజ్రాయిలీలు అర్బెల్ యెహౌద్, మోసెస్‌లను హమాస్ గురువారం విడుదల చేయనుంది. విడుదల కానున్న థాయ్ జాతీయుల గురించిన అధికారిక వివరాలు తెలియలేదు. 2023 నవంబర్‌లో వారం రోజుల కాల్పుల విరమణ సమయంలో 100 మందికి పైగా బందీలలో ఇరవై మూడు మంది థాయ్‌లు ఉన్నారు. మరో ఎనిమిది మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయిల్ చెబుతోంది. వారిలో ఇద్దరు మరణించినట్లు అనుమానిస్తున్నారు. ఇజ్రాయిల్ నేడు 110 మంది ఖైదీలను విడుదల చేయనున్నట్లు సమాచారం.

## మహాకుంభమేళ తొక్కిసలాట : సుప్రీంకోర్టులో పిల్



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా తొక్కిసలాట కారణంగా దాదాపు 30 మంది భక్తులు మృతి చెందారు. 60 మందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టులో అడ్వకేట్ విశాల్ తివారీ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ ఘటనపై సమగ్ర నివేదికను సమర్పించేలా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని, నిర్లక్ష్య వైఖరి వ్యవహరించినందున ఇంతమంది మృతులకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని తివారీ సుప్రీంకోర్టును కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపర మార్గదర్శకాలు ఇవ్వాలని ఆయన పిల్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ మహా కుంభమేళాలో అన్ని రాష్ట్రాల సమన్వయంతో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయించేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని ఆయన కోరారు.

## అఖిలపక్ష సమావేశం



న్యూఢిల్లీ : పార్లమెంట్ భవనంలో గురువారం ఉదయం అఖిలపక్ష సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జె.పి.నడ్డా, అర్జుర్‌రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్‌లు అధ్యక్షత వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు సహా 16 బిల్లులను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేష్, కె. సురేష్, గౌరవ్ గొగోయ్, టిఎంసి ఎంపిలు సుదీప్ బందోపాధ్యాయ, డెరెకె ఒబ్రెయిన్, ఆర్ఎస్‌పి ఎంపి ఎన్.కె.ప్రేమచంద్రన్, బిజెడి ఎంపి సస్మిత్ పాత్ర, డిఎంకె ఎంపి టి.ఆర్.బాలు, ఎస్‌పి ఎంపి రామ్‌గోపాల్‌యాదవ్, జెఎంఎం ఎంపి మహువా మాజి సహా పలువురు ఎంపిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ఆర్ఎస్‌పి ఎంపి ఎన్.కె.ప్రేమచంద్రన్ మాట్లాడుతూ.. ఇది పార్లమెంట్ సమావేశాలకు ముందు నిర్వహించే సాధారణ సమావేశమని అన్నారు. పార్లమెంటు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అయితే ఇందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ఆర్థిక మందగమనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అనేక సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతామని అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు షెడ్యూల్ ప్రకారం.. జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగియనున్నాయి. ఫిబ్రవరి 14 నుండి పార్లమెంటుకు ఇంటర్ సెషన్ విరామం ఉండనుంది. మార్చి 10న ఉభయసభలు తిరిగి ప్రారంభమవుతాయి. జనవరి 31న పార్లమెంట్ ఉఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

## ఏపీలో 'వాట్సప్ పరిపాలన' ప్రారంభం

### ప్రారంభించిన మంత్రి నారా లోకేష్




అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మంత్రి నారా లోకేశ్ప్రారంభించారు. తొలిదశలో 161 సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం మెటాతో ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారి ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించినట్లు తెలిపారు. మన మిత్ర - ప్రజల చేతిలోనే ప్రభుత్వం - ప్రజల చేతిలోనే పాలన - మాది ప్రజా ప్రభుత్వం అనే నినాదాలతో ఈ సేవలను ప్రారంభించామని తెలిపారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్?ఎఫ్, మున్సిపాల్ శాఖల సేవలు ప్రారంభం అయ్యాయి. వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. తొలిదశలో 161 సేవలు, రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రెండో విడత వాట్సాప్ గవర్నెన్స్ కు ఏఐను కూడా జోడిస్తామని పేర్కొన్నారు. 9552300009 వాట్సాప్ నెంబర్ గా ప్రకటించారు. వాట్సాప్ అందరూ వాడే ఫోన్ అప్లికేషన్ అని తెలిపారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తో సులభంగా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. యువగళం పాదయాత్రలోనే వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి సేవలు తీసుకురాలేదని తెలిపారు. ఎంవోయూ చేసుకున్న 3 నెలల 9 రోజుల్లోనే దీనిని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. భవిష్యత్?లో మరిన్ని ప్రభుత్వ సేవలకు విస్తరిస్తామని తెలిపారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని, వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదని మంత్రి నారా లోకేశ్తెలిపారు.

# అక్రమ వలసలపై ఏదీ సక్రమ విధానం?



'అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. దేశంలో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కు పిలిపించుకునేందుకు ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలి' అంటూ శ్వేతసౌధం తాజాగా చేసిన ప్రకటన ఆహ్వానించదగినదే. ఏ దేశానికైనా అక్రమ వలసదారులు గుదిబండలా మారతారనేది నిర్వివాదాంశం. అయితే వారిని వెనక్కు పంపేందుకు విధివిధానాలంటూ ఉండాలి. లేనిపక్షంలో విమర్శలకూ, వివాదాలకూ దారితీస్తుంది. ఇప్పుడు అగ్రరాజ్యం విషయంలో జరుగుతున్నదదే. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే అమెరికా అక్రమ వలసదారుల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని గమనించి, ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. లేడికి లేచిందే పరుగన్నట్లు డొనాల్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి వారం రోజులైందో లేదో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడం మొదలుపెట్టారు. తమ దేశంలో తిష్ఠ వేసుకుకూర్చున్న వేలాదిమంది విదేశీయుల్ని ఉన్నపళంగా, కట్టుబట్టలతో వెనక్కు పంపుతున్నారు. తాను అధికారంలోకి వస్తే అక్రమ వలసదారుల్ని వెనక్కి పంపుతానంటూ ట్రంప్ మొదటినుంచీ చెబుతూనే ఉన్నారు. వలస విధానాన్ని మార్చేస్తాననీ, ప్రపంచంలోనే అత్యంత భారీ డిపోర్టేషన్ చేపడతాననీ హెచ్చరించారు కూడా. ఇప్పుడు అన్నంతపనీ చేస్తున్నారు. అమెరికాను స్వర్గధామంగా భావిస్తూ, అక్కడ ఉద్యోగావకాశాలు సంపాదించి, గ్రీన్ కార్డు సాధించి, అక్కడే స్థిరపడిపోవాలనేది అనేకమంది కల. వీలైతే సక్రమ మార్గంలో, లేనిపక్షంలో అక్రమంగా ఆ దేశంలోకి చొరబడేవారు ఏటా వేల సంఖ్యలోనే ఉంటారు. అక్రమంగా వలస వచ్చినవారు పిల్లల్ని కని, వారికి అమెరికా పౌరసత్వం లభిస్తే చాలనుకుంటారు. ఇప్పుడు ఇదే ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతోంది. అక్రమంగా తమ దేశంలోకి చొరబడి, తమ దేశీయుల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాకుండా, నేరాలకు ఘోరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు పెను సవాలుగా పరిణమిస్తున్నారన్న ట్రంప్ వాదన కాదనలేని సత్యం. దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారితోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడేవారిని నిర్బంధించే బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ట్రంప్ తన కత్తికి పదును పెట్టారు. ఆయన ఆదేశాల మేరకు రోజుకు రెండువందల మందికి పైగా అక్రమ వలసదారుల్ని గుర్తించి, వారిని వెనక్కి పంపే బృహత్ కార్యాన్ని ఇమిగ్రేషన్ అధికారులు నెత్తికి ఎత్తుకున్నారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలకు చెందిన అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపిస్తున్నారు. బ్రెజిల్ వలసదారుల్ని కనీస సౌకర్యాలు సైతం లేని విమానంలో చేతులకు బేడీలు వేసి పంపిన వైనం వివాదాస్పదమైంది. ఇది మానవహక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇలాంటి ఆందోళనలను, నిరసనలను ట్రంప్ లెక్కచేయడం సరికదా, అలాంటి దేశాలను నయానో భయానో బెదిరించి మరీ దారికి తెచ్చుకుంటున్నారు. తమ దేశానికి వలసదారుల్ని తీసుకొచ్చే అమెరికా విమానాలను అంగీకరించబోమంటూ ప్రతిఘటించిన కొలంబియాపై భారియెత్తున సుంకాలు విధిస్తామని హెచ్చరించడం ద్వారా డోనాల్డ్ ట్రంప్ ఆ దేశం మెడలు వంచగలిగారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసేందుకు కంకణం కట్టుకున్న ట్రంప్, ఇందులో భాగంగా తాను అధ్యక్షుడైన తొలి రోజునే జన్మతః పౌరసత్వంపై వేటు వేశారు. పనిలోపనిగా అక్రమ వలసల బెడద ఎక్కువగా ఉన్న మెక్సికో సరిహద్దుల వద్ద జాతీయ అత్యయిక పరిస్థితిని విధించి, వలసల నిరోధానికి పదివేల మంది సైనికులను మోహరించాలని నిర్ణయించారు. అక్రమ వలసల పట్ల డెమోక్రాట్ల ఉదాసీన వైఖరిని ఎండగట్టడం ద్వారా ఎన్నికల్లో ఆయన ఎంతో లబ్ధి పొందారు. అంతమాత్రాన డెమోక్రాట్లు అక్రమ వలసలకు సానుకూలమని అనుకోవడానికి లేదు. దేశ వలస విధానాన్ని సంస్కరించాలని, అందుకు చట్టాల్లో మార్పు అవసరమన్నది వారి అభిప్రాయం. అక్రమ వలసల మాటున నేరగాళ్ల ముఠాలు అమెరికాలో తలదాచుకుంటున్నాయన్నది ట్రంప్ వాదన. వారిలో ఉగ్రవాదులు కూడా ఉన్నారని, వారివల్ల దేశభద్రతకు ముప్పు పొంచి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో వాస్తవం లేకపోలేదు. అమెరికాలో సగటున ఇంటికొకరు ఎలాంటి ఆధారాలు, పత్రాలు లేకుండా ఉంటున్నట్లు అంచనా. దేశ జనాభాలో ఐదు శాతం మంది అక్రమ వలసదారులేనని ఓ సర్వేలో తేలింది కూడా. ఇలా దేశంలో సుమారు 11 లక్షల మంది అక్రమంగా చొరబడి, తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివారిని వెనక్కు పంపడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. అయితే వలసల నిరోధానికి ఆయన చేపడుతున్న విధానమే ప్రస్తుతం ప్రపంచ దేశాల ఆగ్రహానికి కారణమవుతోంది.

# అభివృద్ధి నమూనా కేజ్రీవాల్‌ను గెలిపిస్తుందా?



ఇవ్వాళ యావత్తు దేశం ప్రజల దృష్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై ఉంది. అవినీతి వ్యతిరేక పోరాటం ద్వారా అధికారంలోకి వచ్చి, ప్రత్యర్థి బిజెపి చేతిలో అవినీతి మచ్చను పెట్టించుకొని నాల్గవసారి ముఖ్యమంత్రి పీఠం కోసం పోరాడుతున్న కేజ్రీవాల్ విజయం సాధిస్తారా? మరోసారి సిఎంగా ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌ను ఎన్నుకోవడానికి ఆయన అభివృద్ధి నమూనా తోడ్పడుతుందా? అంటే నిజమేనని ఢిల్లీ ప్రజల ప్రతిస్పందన కొంతవరకు మీడియా సర్వేల్లో ద్వారా వ్యక్తం అవుతోంది. నాల్గవసారి ఎన్నికల్లో గెలవడంఅనేది ఏ రాజకీయ పక్షానికైనా కష్టమైనపనే! అయితే, కేజ్రీవాల్ మాత్రం ఇప్పటి ఢిల్లీ ఎన్నికలను చావోరేవో అన్నరీతిలో తనదైన శైలితో పోరాడుతున్నారు. చాలా మందికి కేజ్రీవాల్ 2013లో అన్నాహజారే ద్వారా ఉద్యమం లో వచ్చి ఢిల్లీ ముఖ్యమంత్రిగా సంకీర్ణంలో వచ్చిన రాజకీయ నేపథ్యాన్నే చూస్తారు. వాస్తవంగా కేజ్రీవాల్ 2013 కంటే ముందే తన సివిల్ సర్వీసు ఉద్యోగాన్ని తృణప్రాయంగా త్యజించి పరివర్తన్ పేరుతో ఢిల్లీలోని 70 మురికివాడల్లో ప్రజలకు తన అనుచర బృందంతో కలిసి ఎనిమిది ఏళ్లు స్వచ్ఛంద సేవలు అందించారు. ఆ నిజాయితీ, పునాదే ఢిల్లీ రాజకీయాల్లో తిరుగులేనిశక్తిగా కేజ్రీవాల్‌ను నిలబెట్టింది. ఆనాటి స్వచ్ఛంద ఉద్యమంలో భాగస్వాములైన మిత్రులే దశాబ్దకాలంగా ఢిల్లీ కేబినెట్‌లో కేజ్రీవాల్ సహచరులుగా ఉన్నారు. తద్వారా ఓ నమ్మకమైన నాయకత్వ బృందం కేజ్రీవాల్‌కు ఢిల్లీ రాజకీయాల్లో కలిసివచ్చింది. కేంద్రంలో అధికారంలో ఉండి అన్ని రకాలుగా నియంత్రణ చేయగల మంత్రాంగం బిజెపి చేతిలో ఉన్నా ఢిల్లీలో కేజ్రీవాల్ నిలదొక్కు గలిగాడంటే తన ఉద్యమ సహచరుల నిస్వార్థ అండదండలే అనడంలో సందేహం లేదు! ఢిల్లీ ఎన్నికలలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. ప్రచార బరిలో బిజెపితో అమీతుమీ తేల్చుకోవడానికి కేజ్రీవాల్ సిద్ధమయ్యారు. ఈ దశలో కేజ్రీవాల్ రాజకీయంగా ఓ మెట్టు ఎక్కగలిగారు. దేశంలో తానే ఇండియా కూటమికి పెద్ద దిక్కు అన్నభావం ఉన్న కాంగ్రెస్‌ను కాదని, ఆ కూటమిలోని ప్రధాన పక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన, శరద్ పవార్ లాంటి వారి మద్దతు కొంత ఆయనకు నైతిక బలాన్ని చేకూర్చింది. తద్వారా కేంద్రంలో బిజెపికి ప్రత్యామ్నాయంగా తానూ నిలవగలమనే రాజకీయ సంకేతాలు కేజ్రీవాల్ ఇవ్వగలిగారు. కాంగ్రెస్‌ను కాదని ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీల మద్దతు కేజ్రీవాల్ సాధించడం భవిష్యత్ రాజకీయ వ్యూహంలో కీలక సంకేతమే! ఇకపోతే ఢిల్లీ ఎన్నికలలో నాల్గవ సారి విజయం సాధించడమనేది ప్రజల్లో కేజ్రీవాల్ అభివృద్ధి నమూనాపై ఉన్న స్థిరమైన నమ్మకంపైనే ఆప్ ఆశలు పెట్టుకొని ప్రస్తుతం పోరాడుతున్నది. 2013లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పదకొండేళ్ల కాలంలో ఢిల్లీ అభివృద్ధిలో కేజ్రీవాల్ పాత్ర, ముద్ర తక్కువేంకాదు! తొలి దశలో ప్రజల గడప ముందుకు పౌరసేవలు అందించిన విషయం నుండి మానవ వనరుల అబివృద్ధికి కీలకమైన విద్య, వైద్యం ఒక అభివృద్ధి నమూనాగా తీసుకొని ఉన్నత ప్రమాణాలు నెలకొల్పకోగలిగారు. దేశం మొత్తం మీద కునారిల్లుతున్న విద్యావ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళి, ప్రభుత్వబడులను ప్రైవేటు విద్యావ్యవస్థకు దీటుగా మలచగలిగారు. అమెరికా అధ్యక్షుడి భార్య ఢిల్లీ పర్యటనలో విద్యాలయాల సందర్శనకు ఆసక్తి చూపడం ఢిల్లీ విద్యారంగం విశిష్ట నమూనాగా తేల్చింది. ఇక విద్య, వైద్యం అనబడే రెండు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించగల అంశాలకు బడ్జెట్‌లో ధైర్యంగా 50శాతం నిధులు కేటాయించిన చరిత్ర ఒక్క కేజ్రీవాల్‌కే ఉంది. దేశాన్ని ఓ కుదుపు కుదిపిన అభయ సంఘటన తర్వాత మహిళలకు బస్‌లు, మెట్రో రైళ్ళలో ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగించడంతో పాటు, భద్రతకోసం మార్షల్స్‌ను నియమించిన ఆలోచన ఆయనదే! మధ్యతరగతికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాయితీ, ఆటో కార్మికులకు ఆర్థిక వనరులు సహకారం, మహిళా సాధికారితకోసం వ్యక్తిగత ఆర్థిక పథకం రూపశిల్పి. ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అమలు జరుపుతున్న పథకాలకు, ఎన్నికల వాగ్దానాలకు పునాది కూడా కేజ్రీవాల్ అభివృద్ధి నమూనా అనడంలో సందేహంలేదు! ఢిల్లీలో రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, శాశ్వత మంచినీటి పథకం కోసం కేజ్రీవాల్ దశాబ్దకాలంగా కేజ్రీవాల్ వేసిన ముద్ర విశిష్టత సంతరించుకున్నదే! ఢిల్లీలో రాజకీయంగా కేజ్రీవాల్ బలం ఏమంటే, విశ్వాసపాత్రమైన అనుచరులు, కార్యకర్తల బలం దండిగా ఉంది. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బలంగానే ఉన్నప్పటికీ ఆప్ స్థాయిలో గుర్తింపు ఉన్న నేతలు లేకపోవడం, కేజ్రీవాల్‌కు దీటైన ముఖ్యమంత్రి అభ్యర్థి కనిపించకపోవడం ప్రతిపక్ష పార్టీల బలహీనతగా ఉంది. గత దశాబ్ద కాలంగా విద్య, వైద్య ఫలితాలు అందుకున్న కొత్త ఓటర్లు ఏకపక్షంగా కేజ్రీవాల్ వైపు మొగ్గుతారనే ఆశలు ఆప్‌కి ఉన్నాయి. బిజెపి మాత్రం తనకున్న అంగ, అర్థబలాలతో నిష్కర్షగా మాట్లాడగలిగే కేజ్రీవాల్ అనబడే ప్రత్యామ్నాయం లేకుండా చూడాలని ఉవ్విళ్ళూరుతున్నది. ఆ మేరకు పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన 53 శాతం ఓట్ల విజయం ధీమాతో బిజెపి ఆప్‌తో అమీతుమీకి సిద్ధం అయింది. ఢిల్లీ ఎన్నికల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ పోరాటం గౌరవప్రదమైన స్థానమే! ఇక ఎంఐఎం, బిఎస్‌పి లాంటి చిన్న, చితక పార్టీలు సైతం ఎన్నికల గోదాలో దిగుతున్నట్లు ప్రకటించాయి? అయితే ఇది కేజ్రీవాల్‌కు ఏమేరకు నష్టం చేస్తుంది? బిజెపికి ఏ మేరకు సహాయపడుతుంది అనేది చెప్పలేని స్థితి. సాఫ్ట్ హిందూత్వ ఓట్లు పొందడం ద్వారా బిజెపి బలం ఎంతోకొంత తగ్గించడం, బలమైన బిజెపి వ్యతిరేక ఓటును పొందడం ద్వారా కాంగ్రెస్‌ను కనీస ఓట్లకు పరిమితం చేయడం. తమ అభివృద్ధి నమూనాతో ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పడం అనే త్రిముఖ వ్యూహం తో తలపడి, మళ్ళీ అధికారంలోకి రావడం ద్వారా దేశంలో జాతీయ పార్టీగా, బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఆప్‌ని నిలబెట్టాలనేది కేజ్రీవాల్ కల! అది ఏమేరకు నెరవేరుతుందో చూడాలి!?.

# అవును నిజం.. చేదు నిజం!



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివర్లో ప్రారంభమవుతున్నాయి. జనవరి 31న మొదలయ్యే తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండవ విడత సమావేశాలు ఇంచుమించుగా నెల రోజుల తర్వాత మార్చి 10 మొదలై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలి విడత సమావేశాలు ప్రారంభం రోజున, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసగిస్తారు. మర్నాడు, ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025- 26 కు వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది కావడం ఒక విశేషం అయితే, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ 0.3 ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి తొలి బడ్జెట్ కావడం మరో విశేషం. బాగుంది. అయితే, ఇలాంటి విశేషాలు ఎన్నున్నా, పార్లమెంట్' సమావేశాల పనితీరు, 'నానాటికీ తీసికట్టు నాగం భోట్లు' అన్నట్లుగా దిగజారుతోంది. అందుకే, పార్లమెంట్ సమావేశాల పట్ల రాజకీయ వర్గాల్లోనే కాదు, సామాన్యులలో కూడా ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలను చర్చించి, పరిష్కార మార్గాలు చూపించవలసిన పార్లమెంట్' సమావేశాలు, తెల్ల ఏనుగులను తలపిస్తున్నాయనే విమర్శలను ఎదుర్కొంటున్నాయి. నిజానికి రంగులతో సంబంధం లేకుండా అధికార ప్రతిపక్షాలు రెండూ కూడా పార్లమెంట్‌కు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వడం లేదు. ఏదో మొక్కుబడి తంతుగా, సమావేశాలు నిర్వహించడమే కానీ, పద్ధతిగా, ప్రజాస్వామ్య బద్ధంగా సభను నిర్వహించాలనే ఆలోచన, అటూ ఇటూ ఎటు కనిపించడం లేదు. అందుకే, ఎవరికీ వారు, సమావేశాల క్రతువను 'మమ' అనిపించి, ఓ పనైపోయింది అని అనుకుంటున్నారు. అందుకే, ప్రజల్లోనూ పార్లమెంట్, సమావేశాల పట్ల ముందున్న ఆసక్తి ఇప్పుడు కనిపించడం లేదు. సహజంగా పార్లమెంట్ సమావేశాలు, ప్రారంభమవుతున్నాయి అంటే, సమావేశాల్లో ఏయే అంశాలు చర్చకు వస్తాయి, ప్రజాసమస్యలు ఏ మేరకు చర్చకు వస్తాయి, అనే చర్చ జరుగుతుంది. ఇక బడ్జెట్ సమావేశాలు అంటే, వేరే చెప్పనక్కర లేదు. ప్రజలు ఏవేవో ఊహించుకుంటారు, ధరలు, పన్నులు, మౌలిక వసతులు, రాయితీలు ఇలా చాలా చాలా విషయాల్లో చాలా చాలా చర్చ జరురుగుతుంది. నిజానికి, ఇప్పుడు కూడా అలాంటి చర్చ జరుగుతూనే వుంది. అయితే, ఆ చర్చకు విలువ వుందా? గౌరవ పార్లమెంట్ సభ్యులు ప్రజల గళం వినిపించుకుంటారా? ప్రజా సమస్యలను చర్చించి, పరిష్కారాలు చూపుతారా, అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయా అంటే, అనుమానం అక్కర లేదు. అందుకే, దేశంలో రాజకీయ విలువలు దినదిన ప్రవర్ధమానంగా దిగజారుతున్నాయి' అనే మాట తరచు వినవలసి వస్తోంది. అవును. ఇది చాలా కాలంగా జరుగుతున్నదే, సర్వత్రా వినిపిస్తున్నదే. అందులో ఎవరికీ ఎలాంటి అనుమానం లేదు. అటు రాజకీయ నాయకులు, ఇటు రాజ్యాంగా నిపుణులు, చివరకు సర్వోన్నత న్యాయస్థానం మొదలు సామాన్య మానవుల వరకు అందరిదీ అదే మాట, అదే అభిప్రాయం. నెహ్రూ నుంచి మోడీ వరకు పాలనా పగ్గాలు ఎవరి చేతిలో ఉన్నా, దేశంలో రాజకీయాలు, రాజకీయ విలువల ఏటికేడాది దిగజారుతూనే ఉన్నాయి. గత సంవత్సరం చివర్లో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు, ఎంత సుందర ముదనష్టంగా సాగాయో, ఏ స్థాయికి దిగజరాయో, వేరే చెప్పనక్కరలేదు. మన మీద మనకే అసహ్యం కలిగే స్థాయిలో పార్లమెంట్, పార్లమెంట్ ప్రాంగణం వేదికగా అనేక జుగుత్సాకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. గౌరవ ఎంపిలు ఒకరిని ఒకరు తోసుకుని, కొట్టుకుని పార్లమెంట్ ప్రాంగణాన్ని 'పవిత్రం' చేశారు. ఇంత చేసి, చివరకు పార్లమెంట్, శీతాకాల సమావేశాలు ఏమైనా సాధించాయా అంటే. హళ్లికి హళ్లి సున్నకు సున్న. సమావేశాలు ప్రజాధనం వృథా కావడం మినహా మరో ప్రయోజనం జరిగింది లేదు. అవును, గత సంవత్సరం చివర్లో నవంబర్ 25 డిసెంబర్ 20 వరకు జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాలు, సదరు సంవత్సరంలో జరిగిన సమావేశాల్లో అత్యంత అనుత్పాదక' సమావేశాలుగా ముగిసిపోయాయి. ప్రముఖ వ్యాపారవేత్త అదానీ అస్తుల వివాదంతో మొదలైన శీతాకాల సమావేశాలు, చివరకు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్'పై హోం మంత్రి అమిత షా చేసిన వ్యాఖ్యల వివాదంతో ముగిసిపోయాయి. ఇక్కడ ఎవరి వాదన ఏమిటి? ఏది మంచి, ఏది చెడు? అనే విషయాన్ని పక్కనపెడితే, దినదిన ప్రవర్ధమానంగా దిగజారుతున్న పార్లమెంట్' పని తీరుకు శీతాకాల సమావేశాలు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచాయి. ఈ సమావేశాలు, మరో మైలు రాయిని కూడా దాటాయి. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా అధికార, ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్ ప్రాంగణంలో, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్' పై తమకు గల గౌరవాన్ని చాటుకునేందుకు పోటాపోటీగా ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఒకరి నొకరు తోసుకున్నారు. ఒక మాజీ మంత్రి సహా ఇద్దరు అధికార బిజెపి సభ్యులు గాయాలతో ఆసుపత్రికి చేరారు. ఆ విధంగానూ 2024 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మరో మలిన చరిత్ర సృష్టించాయి. అదలా ఉంటే, పార్లమెంట్ సమావేశాల సమయం వృథా కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథాగా కొట్టుకుపోతోంది. పార్లమెంట్ ఉభయ సభల నిర్వహణకు నిమిషానికి రెండున్నర లక్షల రూపాయలు ఖర్చవుతాయని ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థల లెక్కలు చెపుతున్నాయి. మొన్నటి శీతాకాల సమావేశాల్లో మొత్తం 65 గంటల 15 నిముషాల సమయం వృథా అయింది. అంటే రూ. 97,87,50,000 వృథా అయింది. నిజానికి, గత సంవత్సరం ఆఖర్లో జరిగిన శీతాకాల సమావేశాలు మాత్రమే, కాదు, అంతకు ముందు జరిగిన పార్లమెంట్ సమావేశాలు ఏవీ కూడా సజావుగా సాగిన సందర్భం ఏదీ లేదు. అంతే కాదు, రేపటి బడ్జెట్ సమావేశాలు సహా, భవిష్యత్ సమావేశాలు అయినా సజావుగా జరగాలని కోరుకోవచ్చును గానీ, అలాంటి సంకేతాలు అయితే, కనిపించడం లేదు. అందుకే, నిజానికి ముందు ముందు మన ప్రజాస్వామ్యం, మరింత అధ్వాన స్థితికి దిగజారినా ఆశ్చర్యపోనవసరం లేదని అంటున్నారు. అలాగే, రాను రాను రాజు గుర్రం అన్నట్లు రాను రాను మనప్రజాసామ్యం ప్రశ్నార్థకంగామారుతోంది. ఇది నిజం. చేదు నిజం.